Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 278

# ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 6-1-1960

THE ANDHRA PATRIKA - MADRAS

6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

| | రు. న.పై. | | రు.న.పై. |
|---|---|---|---|
| సంవత్సర చందా | 28 00 | 3 మాసముల చందా | 8 00 |
| 6 మాసముల చందా | 14 00 | నెల చందా పోస్టుద్వారా | 2 50 |

నెలచందా ఆఫీసునకుగాని ఏజంటునకుగాని కౌంటర్‌గా 2 40
విడిప్రతి పాదాదివాళ్లో 0.07న.పై ఆదివారం దినపత్రిక 0 18
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
వసంతకుసుమాకర రస
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను వశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిట్‌పూర్ రోడ్డు, కలకత్తా - 1.

# విద్యుచ్ఛక్తి, సీలేరు పథకం, పి.డబ్ల్యు.డి సిబ్బంది జీతాల హెచ్చింపు

## సీలేరు ప్రాజెక్టు తొలిఘట్టం

### 623 లక్షల అంచనాలకు ప్రభుత్వం మంజూరు

హైదరాబాద్, జనవరి 5: ఎగువ సీలేరు జలవిద్యుత్ పథకము మొదటి దశకు సంబంధించిన సబ్‌స్టేషన్, ప్రసార మార్గముల నిర్మాణమునకు సంబంధించి ప్రారంభంలో రు 623 లక్షలు ఖర్చుఅయ్యే అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం వారు ఆమోదించారు. ఈ ఖర్చు పని ప్రారంభమైన మూడవ సంవత్సరానికి 927 లక్షలకు పెరుగుతుంది.

## రైలు ప్రమాదంలో 30 మంది మృతి

### 80 మందికి గాయాలు

మిలాన్, జనవరి 5: ఈశనివారంలో పొన్లాబద్ద రైలు పట్టాలు తప్పి పడిపోయినందున 30 మంది చనిపోయారని, 80 మంది గాయపడ్డారని వార్త అందింది. ఎంతమంది చనిపోయిరదీ ఖచ్చితంగా తెలియుదుకొని ఇది చాలా భయంకరమైన ప్రమాదమే.

బర్మా స్వతంత్ర వార్షికోత్సవ సందర్భంలో మద్రాసులోని బర్మా వైస్ కాన్సుల్ (జనవరి 4 న) కానె మారా హోటల్‌లో విందుచేశారు. చిత్రంలో ఉన్నవారు: (ఎడమవైపునుంచి) బర్మా వైస్ కాన్సుల్. మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురామ్ మేధీ. శ్రీమతి ఆంగ్ థెట్.

## ఆంధ్రలో బియ్యం సేకరణ ధర కొద్దిగా హెచ్చింపు

### పార్లమెంటు బడ్జెట్ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 4: పార్లమెంటు బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 9 తేదీన రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభమవుతుంది.

### ముసుపటికన్నా 14 పైసలు అదనం: కేంద్రం ఉత్తర్వు

హైదరాబాద్, జనవరి 5: కేంద్రప్రభుత్వం 1959 సంవత్సరపు బియ్యం, ధాన్యం (ఆంధ్రప్రదేశ్) రెండవ ధరల కంట్రోలు వుత్తర్వుకు కొన్ని మార్పులు చేశారు.

ఈ మార్పు ననుసరించి బియ్యానికి వివిధస్థలాల్లో నంచీ ధరతో సహా 82-2/7 పౌనుల మణుగుకు గత ఫిబ్రవరిలో నిర్ణయించిన ధరలకంటే 14 నయాపైసలు పెంచారు.

వివిధ కేంద్రాలలో ఇప్పుడు నిర్ణయించిన ధరలు ఇల్లా వున్నాయి: గతి ఫిబ్రవరిలో నిర్ణయించిన ధరలను బ్రాకెటులో ఇస్తున్నాం.

I కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పు, గోదావరి గుంటూరు, వరంగల్లు నిజామాబాద్, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలు. (1) పన్నాలు: కె. 12 పన్నుకుసుమ 17.64 (17.50; ఫైల్లీ బోగాలు (వంక పన్నం) 18.14 (18.00) పన్నాలు 18.14 పన్ను కృష్ణకాటు కలు 19.89 (19.75); కిచిడీ-కిచిలీ సాంబా) 20.39 (20.25) బంగారు తీగెలు 22.14 (22.00); ఇతర రకాలు రు 17.64 (17.50).

(2) ముతకలు: నల్లాగ్లు లేక ఇతర రకాలు రు 15.64 (15.50); గరికలు 16.14 (16.00); బపగిరి 16.14(16.00) కుసుమ రు 16.89 (16.75) రాసిలు రు 16.89; అక్కుల్లి 17.14 (17.00), ఇతర రకాలు 16.14 (16.00).

II నెల్లూరు జిల్లా (1) పన్నాలు: మొలకలొలకలు రు 20.89 (20.75) ముతకలు: కేసరి - ఎరుపు రు 15.64 (15.50), కేసరి - తెలుపు రు 16.14 (16.00)

## వశిష్టపై వంతెనకు శంకుస్థాపన

### కోనసీమ చరిత్రలో మరువరాని సంఘటన

### ఇంజనీర్ దురానీ వివరణ

("ఆంధ్ర పత్రిక" విలేఖరి)

తణుకు, జనవరి 5: పశ్చిమగోదావరిజిల్లా సిద్ధాంతం చేరువలో వశిష్ఠానదిపై వంతెనకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నిన్న శంకుస్థాపన చేశారు.

ఆసందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డికీ, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కె. వి. నరసింగరావుకూ, రహదార్లశాఖ ప్రధానఇంజనీరుశ్రీ ఎన్. దురానీ సమర్పించిన వ్యాసపత్రంలో ఇట్లా ఉన్నది:

"గోదావరి శాఖలతోనూ, పంటకాలువలతోనూ జలాభృతమైన ప్రాంతాలలో నివసిస్తున్న కోనసీమ డెల్టాప్రజలకు ఈరంతెన చాలా ఉపయోగకరమైనది. కీర్తిశేషులు కళా వెంకట్రావుగారి కృషి ఫలితంగా మదరాసు - కలకత్తా రహదారికి ఈ ప్రదేశంగుండా డైవర్షన్ మంజూరయినది. ఈ రహదారి బారాయణపురము, తాడేపల్లిగూడెం, ప్రత్తిపాడు, దువ్వ, తిణుకు, పెరవలి, ఖండవల్లి మీదుగా వశిష్ఠానదికి ఇక్కడా, ఆలమూరువద్ద గౌతమీనదినీ దాటుతుంది. రాజమండ్రి ప్రాంతాలలా చేరువుద్వారా మదరాసు-కలకత్తా రహదారిలో కలుస్తుంది. దీని పొడవు 70 మైళ్లు. ఈరహదారికి వంతెలనిర్మాణానికి సుమారు రు 370 లక్షలు అవుతుంది."

"గౌతమీనదికి ఆలమూరువద్ద ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డియే శంకుస్థాపన చేశారు. ఆవంతెన నిర్మాణం కొద్ది కాలంలో పూర్తి అవుతుంది."

"ఈ సభకు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు అధ్యక్షత వహించడం చాలా సమంజసంగా ఉన్నది. వారు రహదార్లశాఖను స్వీకరించిన కొద్దిరోజులలోనే ఛిద్రాపురం వంతెన, వశిష్ఠానదిమీద వంతెనవంటిది. 800 లక్షలు ఖర్చయ్యే ఇతర పనులు మంజూరయినవి. ఇందాక ప్రజాప్రతినిధులు పనులను ఈ శాఖకు సంబంధించినంతవరకూ సంపూర్ణంగా ప్రజలకు అందేయగలమని ఇంజనీర్లు తీర్చుకు హామీ యిస్తున్నాను."

"ఈ కార్యక్రమంలో రెండు పెద్ద వంతెనలూ, 70 మైళ్ళ రహదారి, అనేక చిన్నవంతెనల నిర్మాణం జరగాలి. గౌతమీ నదిమీద వంతెనకు రు. 172 లక్షలూ, వశిష్ఠానదిమీద వంతెనకు రు. 94 లక్షలూ, వంతెనలను కలుపుతూ నిర్మించవలసిన రహదారికి చిన్న వంతెనలతో కలిపి రు. 104 లక్షలూ అవుతుంది. ఈ రహదారి నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలకూ ఇక్కడినుంచి రాకపోకల సౌకర్యం యేర్పడుతుంది. 1951 నుంచీ మంజూరైన పద్దులకు అనుగుణంగా ఈ పనులన్నీ జరుగుతున్నది. ఇక మూడు సంవత్సరాలలో ఈ వంతెనతోపాటు ఇవన్నీ పూర్తి అవుతవి."

"గౌతమీనది వంతెనకు నిర్ణయించిన పునాదుల బావులు సుమారు 97 అడుగులు మాత్రమే తీసుకు వెళ్ళినవి. ఈ వంతెన పునాదుల బావులలో తు 150 అడుగుల దాకా ఉంటుంది. వశిష్ఠలో సుమారు 11 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. ఆ నీటిని వంతెనగుండా ప్రవహింపచేయడానికి వంతెనబొడవు 3132 అడుగులుండాలని నిర్ణయించారు. ఉక్కూ, సిమెంటు పకోలంలో సప్లయి అయితే అనుకున్నట్లు మూడు సంవత్సరాలలోగా దీని నిర్మాణం పూర్తిచేయగలము."

"ఇదివరకు ఒకసారి మనవిచేసినట్లు మన్యప్రాంత రహదార్ల అభివృద్ధి పథకాలను అయిదు సంవత్సరాలలో పూర్తి చేయవలసి ఉన్నా, మూడు సంవత్సరాలలోనే పూర్తిచేయగలమని చెప్పి వంతెని... అదే విధంగా మూడు సంవత్సరాలలో పూర్తిచేసితిమి. తమ ప్రోత్సాహమూ, సమర్థమైన నాయకత్వమే ఇందుకు కారణాలు."

"మన్యప్రాంతాలలోనమని మేము తెయారుచేసిన పథకాలకు ఇంకొంతకాలం పట్టు వచ్చేదేమో. మన విశాలరాష్ట్రము యొక్క ముఖ్యలక్ష్యాలను కేంద్రప్రభుత్వము చేసుకుంటుపడేసి, కాలయాపన లేకుండా ఉత్తరువులు వచ్చేలా కాగడానికి వీలుగా మన ప్రతినిధి నొకరిని ఢిల్లీలో నియమించడంలో తమ పరిపాలనా దక్షతను నిరూపిస్తున్నది. మారహదారి పనులకు బకాయి పడవ సుమారు 24,000 టన్నుల ఉక్కును పేకరించటంలో ఆప్రతినిధి తోడ్పడగలరని ఆశిస్తున్నాను. మరొక పాత్రి మీకు, పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు ఇంజనీర్లందరి తిరుపునా స్వాతంత్రం చెలుగుతున్నారు."

## కందహార్ లో సంఘర్షణలు

### గోషా రద్దుకు పరిణామం

కరాచి, జనవరి 4: ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం గోషా రద్దును ప్రోత్సహించడానికి, ఇతర చర్యలు జరిపినందుకు పరిణామంగా కందహార్ ప్రాంతంలో పక్షం రోజుల క్రింటట సంఘర్షణలు సంభవించినవి. ఆఫ్ఘన్ సైన్యం ఆ సంఘర్షణలను అణచివేసినదనీ, అక్కడి పరిస్థితులు తిరిగి ఎప్పటివలె ఉన్నవని అభిజ్ఞవర్గాలవారు ఈ వేళ చెప్పారు.

డిసెంబరు 21-వ తేదీని సంఘర్షణలు సంభవించడంతో ఆ ప్రాంతియులో అనుమతి పరిచిన కర్ఫ్యూ నిర్బంధాలు కూడా పడలించారు. ప్రభుత్వ కార్యాలయాలు మామూలుగా పని చేస్తున్నవి. ఆ కొట్టాటలలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినారనీ, ఎనమందుగురికి గాయాలు తగిలినవని అప్పట్లో అధికారత్యా ప్రకటించారు.

గోషా అంతం చేయడానికి ప్రభుత్వం పూనుకొనడమే ఈ కల్లోలానికి కారణం. అది ఇస్లాం మత ధర్మానికి విరుద్ధమని ముతాచార్యులు ఒకరు ఖండించారు.

## మూడవ టెస్ట్

### ఆస్ట్రేలియా 8 వికెట్లకు 387

బొంబాయి, జనవరి 5: భారత జట్టుతో ఇక్కడ సాగుతున్న మూడవ క్రికెట్ టెస్టులో వాలుగవరోజు సేకరలంచ్ విరామ సమయానంతరం ఆస్ట్రేలియా జట్టు ఎనిమిదివికెట్లకు 387 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించినది. ఇది భారతీయ జట్టు మొదటి ఇన్నింగ్సు స్కోరుకన్న 98 పరుగులు అధికం.

టి వికెట్లకు భారతజట్టు రెండవ ఇన్నింగ్సులో వికెట్ నష్టంలేకుండా 25 పరుగులు చేసినది.

ఆస్ట్రేలియా ఇన్నింగ్సులో నీల్ హార్వే 102 పరుగులు, నార్మన్ ఓనీల్ 168 పరుగులు చేశారు. భారతీయ బౌలర్లలో బాపూనాడ్కర్ 105 పరుగులకు ఆరువికెట్లు తీసుకొన్నారు.

పారిస్, జనవరి 4: నోబెల్ బహుమాన అల్బర్ట్ కామస్ ఇంకా పెన్స్ సమీపంలో కారు ప్రమాదంలో మరణించారు.

## మేనెలలో మానవుని ఖగోళయాత్ర

### కొత్త రాకెట్ ప్రయోగించి సురక్షితంగా భూమికి తేవాలని రష్యా సంకల్పం

వియన్నా, జనవరి 4: నాలుగు అగ్రరాజ్యాల అధినేతలు మే 16 వ తేదీని సమావేశం అయ్యేలోగా "ప్రపంచ మంతటికీ అచ్చెరువు గొలిపే విధంగా" రష్యా అంతరిక్షంలోనికి కొత్త రాకెట్ ప్రయోగించనున్నదని సోవియెట్ శాస్త్రజ్ఞులు చెప్పారని బుడాపెస్టు రేడియో నేటి రాత్రి ప్రకటించినది.

మనుషులతో ఒక స్పుట్నిక్‌ను అంతరిక్షంలోనికి పంపాలనీ, దానిని తిరిగి భూమికి తీసుకొనిరావాలని రష్యా సంకల్పించినది, స్పుట్నిక్‌లోని మానవుల రక్షణకు తగు కట్టుదిట్టాలు జరిపే సమస్యతోగా పరిష్కృతం అవుతుందని కూడా బుడాపెస్ట్ రేడియో వెల్లడి చేసినది.

## హనుమంతరావు సంఘ సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయం: 58 ఆగస్టునుంచీ అమలు

### అదనంగా 12 లక్షలు ఖర్చు: సమ్మెసంకల్పాన్ని విరమించుకోవాలని మంత్రి విజ్ఞప్తి

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిశాఖ పి. డబ్ల్యు. డి. కార్ఖానా, హైదరాబాద్ వాటర్‌వర్క్సులో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు, సర్వీసు ముదరాలు, భత్యాలనుగురించి హనుమంతరావు సంఘము చేసిన సిఫార్సుల మేరకు రాష్ట్రప్రభుత్వము తన నిర్ణయాలను నేడు ప్రకటించింది. ఇందువల్ల ప్రభుత్వానికి అదనముగా రు 11,89,000 లు ఖర్చు తగులుతుంది.

పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి నేడు ఈ నిర్ణయాన్ని ప్రకటించి పనివారు ఇందు నిమిత్తము సమ్మెకు దిగటం అనవసరం అని చెప్పారు.

ఈ మూడు శాఖల్లోని ఉద్యోగులు ప్రభుత్వంవారికి సమ్మెనోటీసు జారీ చేసివున్నారు. హనుమంతరావు సంఘం సిఫార్సులను అమలు జరపకపోయిన పక్షంలో 6 వ తేదీ నుంచి సమ్మె చేయవలసి వస్తుందని హెచ్చరించి వున్నారు.

ఈ నిర్ణయాన్ని ప్రకటించటం అవసరం ఎందుకయిందో వివరిస్తూ మంత్రి ఇలా చెప్పారు: "1958 ఆగస్టులో హనుమంతరావు సంఘం సిఫార్సులను ప్రకటించి వున్నాము. అందులో సూచించినట్లు పనివారల వర్గీకరణకు ప్రభుత్వము ఒక ప్రత్యేకోద్యోగిని నియమించవలసివచ్చింది. అంతేగాక పలువిధ వ్యత్యాసాలను సవరించుచేయవలసిన అవసరం కూడా కలిగింది. ఆ ప్రత్యేకోద్యోగి ఈ పనులన్నీ పూర్తి చేసి నివేదికను సమర్పించారు. అతడు వాటి ఆ నివేదికనుగురించి ఆయాశాఖల అధిపతులతో చర్చించి ప్రభుత్వము కొన్ని నిర్ణయాలకు వచ్చింది."

ఈ మూడు శాఖల్లోను మొత్తము 8758 ఉద్యోగులు వున్నారు. ఈ నిర్ణయాలవల్ల వీరికి ఇప్పుడు వేతనాలక్రింద మొత్తము 5 లక్షల 80 వేల 708 రూపాయలు, సర్వీసు ముదరాలక్రింద 2 లక్షల 2 వేల 966 రూపాయలు, భత్యాలక్రింద 4 లక్షల 5 వేల 737 రూపాయలు అదనముగా ఖర్చు అవుతుంది.

"ప్రత్యేకోద్యోగి సిఫార్సుల ప్రకారము వర్గీకరణం చేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది. తిక్కన వివరాలు క్రమంగా తెలుస్తవి. పరిహారపు భత్యము, స్కేళ్ళు మొదలయిన విషయాల్లో హనుమంతరావు కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. అయితే ఆ సంఘము చేసిన ఇంటి అద్దె అలవెన్సు, సిటీ అలవెన్సు మాదిరిగా మాత్రం ఆమోదించలేదు.

1958 ఆగస్టునుంచి ఈ నిర్ణయాలు అమల్లోకి వస్తాయి.

ఈ నిర్ణయాలవల్ల విద్యుచ్ఛక్తి శాఖలో 75 వందలమందికి, పబ్లిక్ వర్క్సు కార్ఖానాలో 610 మందికి, హైదరాబాద్ వాటర్ వర్క్సులో 648 మందికి లాభం కలుగుతుంది.

వీటిని అమలు జరపటంవల్ల అయ్యే ఖర్చు ఈ విధముగా వుంటాయి. విద్యుచ్ఛక్తిశాఖ.

వేతనాల్లో మార్పువల్ల-5 లక్షల 48 వేల 429; సర్వీసు ముదరాలవల్ల-1 లక్ష 66 వేల 445; భత్యాలుక్రింద-3 లక్షల 59 వేలు; మొత్తము 10 లక్షల 68 వేల 816 లు.

పి. డబ్ల్యు. డి. కార్ఖానా: వేతనాలు-రు 28,860; సర్వీసు ముదరాలు-రు 22116; భత్యాలు 27732 లు మొత్తము రు 78,708 లు.

వాటర్ వర్క్సు: వేతనాలు-రు 8414, సర్వీసు ముదరాలు రు 14,435 లు; భత్యాలు 19,005; మొత్తము రు 41,854 లు.

ఈ నిర్ణయాలు రాష్ట్రంలో పైన పేర్కొనబడిన మూడు శాఖలలోని పనివారలకు వర్తిస్తాయి.

### రాజభవనం వార్తలు

హైదరాబాద్, జనవరి 5: శాసనసభ్యుడు శ్రీ గోపాలకృష్ణ రెడ్డి (గూడూరు) మైకోగనుల యజమాని శ్రీ ఆర్. రెడ్డి, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి. జె. వాయోదు నిన్న రాజభవనంలో గవర్నరును కలుసుకున్నారు.

భారతదేశంలో ఇటలీ రాయబారికి వారి పత్నీమణికి గవర్నరు, శ్రీమతి లలితాసాచార్ విందు ఇచ్చారు.

వారినికతన సమావేశానికి శ్రీమతి లలితాసాచార్ అధ్యక్షత వహించారు.

### బాయీ సాబ్

"దేశంలో పంటలు అభివృద్ధి చేసే మార్గాలేమిటో పరిశీలించి తెలుసుకోడానికి ఢిల్లీలో జరుగుతున్న వ్యవసాయప్రదర్శనం చూడి రమ్మని ఆర్డరు పంపించారు; ఆర్డర్లు వేయడం తేలికే; ఉన్నిదుస్తు తెక్కడనుంచి తీసుకురాను?"

## చైనా చే అణ్వస్త్రం పరీక్ష! 61-62 లో సంభవమట

వాషింగ్టన్, జనవరి 4: కమ్యూనిస్టుచైనా మొదట సంకల్పించిన సమయానికి కనీసం ఆరు సంవత్సరాలు ముందుగా 1961 అంతంలో కాని 1962 ప్రారంభంలోకాని మొదటిసారి అణ్వాస్త్రపరీక్ష జరుపుతుందని 'అమెరికాన్యూస్ అండ్ వర్ల్డ్ రిపోర్ట్' పత్రిక నేడు ప్రకటించినది.

చైనా, రష్యాదేశాలు శాస్త్రీయ సాంకేతిక సహకార ఒప్పందం జరుపుకొన్నవని, అణ్వాస్త్రాల నిర్మాణానికి వలసిన యురేనియమ్, పూటోనియమ్ మున్నగు ముడిసరుకులను చైనాకు రష్యా సరఫరా చేస్తున్నదని హాంకాంగ్‌లోని చైనావర్గాలవారు చెప్పారని ఈ పత్రిక వివరించినది. కాని ఆ వర్గాలవారు ఎవరో పేర్కొనలేదు.

చైనాకు అణుశక్తి ఉత్పాదక యంత్రపరికరాలు సరఫరా చేయడానికికూడా అంగీకరించినదట. పెకింగ్ సమీపంగా నెలకొల్పిన మొదటి అణుశక్తి ఉత్పాదక కేంద్రం ఇదివరకే పనిచేయ ప్రారంభించినది. మరికొన్ని కేంద్రాలు నిర్మాణంలో ఉన్నవి.

## నిరుత్సాహకరమైన చైనా ఆర్థికస్థితి

హాంకాంగ్, జనవరి 3: కమ్యూనిస్టు చైనా ఉపప్రధాని లీపూచున్, 1959 లో లెవజేళంలో జరిగిన ఉత్పత్తులను గురించి చెప్పిన వివరాలను, ఈడాదికి సూచించిన కొత్తఉత్పత్తి కోటాలను పోల్చి చూచినప్పుడు, కమ్యూనిస్టుచైనా ఆర్థికచిత్రం ఎంత నిరుత్సాహకరంగా వున్నదీ స్పష్టమౌతున్నది. 1959 లో చైనాప్రకృతి సిద్ధమైన ప్రమాదాలు పెక్కింటిని ఈ మధ్యను కొన్ని సంవత్సరాలలో లేనంతగా ఎదుర్కొనవలసి వచ్చిందనికూడా ఆయన ఈ సందర్భంలో అంగీకరించాడుకూడా.

చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం అధికార పత్రిక "రెడ్ ఫ్లాగ్" దాని కొత్త సంవత్సరం తొలిసంచికలో 1959 లో చైనా ఆర్థికవ్యవస్థను సమీక్షిస్తూ వ్రాసిన వ్యాసంలో గమనీయమైన కొన్ని మినహాయింపులు కానవచ్చాయి.

ఉదాహరణకు 1955 లో చైనాలో "ఎన్నిటన్నులు" ఆహారధాన్యాలు ఉత్పత్తిఅయినదీ ఈ వ్యాసం చెప్పడం లేదు. ప్రకృతి సిద్ధమైన ప్రమాదాలు సంభవించినా లక్షించిన కోటాలకంటే మించి ఉత్పత్తిజరిగిన ఆహారధాన్యాల "మొత్తం మొత్తం" పుండన్నాడు. అలాగే పత్తిపంటకు లేళ్ళలోను, బొగ్గు ఉత్పత్తి టన్నులలోను ఈ వ్యాసం వివరించడం లేదు.

చైనాలో ఉత్పత్తులను గురించి మాటగా చెప్పేదానికి, ఆ తరువాత కొత్తమదింపుగా చెప్పేదానికివున్న వ్యత్యాసాన్ని బట్టి అంకెలవల్ల తెలుసుకోవచ్చు.

ఆహారధాన్యాలు 1958లో చెప్పింది 2750 లక్షల టన్నులు. చివరకు చూపిన లెక్క 500 లక్షల టన్నులు. 1959 లో చెప్పింది అంకెలులేవు. 1960 కి లక్షించిన అంకెలు లేవు.

పత్తిపంట 1958 లో చెప్పింది 33½ లక్షల టన్నులు. చివరకు చూపిన లెక్క 21 లక్షల టన్నులు. 1959 ఆరంభంలో చెప్పింది 50 లక్షల టన్నులు. మార్చు చేసిన కోటా 23 లక్షల టన్నులు. 1959 లో చెప్పింది అంకెలులేవు. 1960 కోటా యివ్వలేదు.

### ఢిల్లీకి ఫీల్డ్‌మార్షల్ మాంట్‌గోమరీ రాక

న్యూఢిల్లీ, జనవరి 5: ఫీల్డ్ మార్షల్ వైకౌంట్ మాంట్‌గోమరీ లండన్ నుంచి విమానంలో ఈ ఉదయం ఇక్కడికి వచ్చారు. ప్రధాన మంత్రికి అతిథిగా ఉంటారు. అంతర్జాతీయ పరిస్థితి గురించి ఆయన నెహ్రూతో ఇష్టాగోష్ఠి చర్చలు జరుపుతారని తెలుస్తోంది. భారతి చైనాల పరిహద్దు వివాదం పంచతి శ్రీ నెహ్రూతో చర్చిస్తారా అని లండన్ నుంచి బయలు దేరబోయే ముందు అడిగారా ఏమి మాట్లాడేది ముందుగా ఎలా చెప్పగలను అన్నారు.

దూరప్రావ్యంలో (కిటెన్ పదాతి దళాల అధిపతి జనరల్ రిచర్డ్ హోల్ నిన్న మధ్యాహ్నమే ఇక్కడికి వచ్చారు.

## అంతరరాష్ట్ర దొంగల అరెస్టు

### 2 వేల రూపాయల సొత్తు స్వాధీనం

హైదరాబాదు, జనవరి 5: అంతరరాష్ట్ర దొంగలుగా పేరుప్రఖ్యాతిగల రాజస్థాన్ వాసికంత్రేభట్టు ముఠా లోమ్మిది నుండిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు.

పెద్దపల్లి అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్ ఇంట్లో జరిగిన చోరీ సందర్భంగా కౌలసిన ముగ్గురు ఈ ముఠాలో దొరికారు. ఈముఠావద్ద రెండువేల రూపాయల విలువగల బంగారం, తిదితిర వస్తువులు పోలీసులకు దొరికాయి. అదిలాబాద్, కరీంనగరం జిల్లాలలో జరిగిన ఎనిమిది దొంగతనాలతో సంబంధం వున్నట్లు మిగిలిన ఆరుగురు వప్పుకున్నారు. ఈ దొంగతనాలకు సంబంధించిన మూడువేల రూపాయలసొత్తును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### శాసనసభ కాంగ్రెస్ నాయకత్వం

### పోటీనివారణకు చివరి ఘడియదాకా కృషి

### ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, జనవరి 5 "ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ నాయకత్వానికి పోటీలేకుండా చేయడానికి 10 వ తేదీ ఉదయం 10 గంటల దాకా చేసు కృషిస్తూనే ఉంటాను. చేసు ఎన్నికలమైన ఎన్నిక సాధించడానికి అందరితో నా సంప్రదింపులు జరుపుతున్నాను. సంభాషణలు విఫల మవడమన్నది ఎన్నటికీ ఉండదు." అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ పత్రికా విలేఖరులతో చెప్పారు.

శ్రీ సంజీవయ్య, గోపాల రెడ్డిగార్ల పేరు ఆలోచించినమాట వాస్తవమేనా అని అడిగ్గా, చాలా పేర్లు ఆలోచనకు వచ్చాయి అందులో వారిపేరుకూడా ఉండవచ్చునని ముఖ్యమంత్రి చెప్పారు. సంభాషణలు జరిగేటప్పుడు ఏదో ఒక పేరు వస్తూనే ఉంటుందని ఏకగ్రీవ ఎన్నిక సాధించడానికి తాను పతిమతి మవుతున్నామని చెప్పారు.

ఇవాళే సంజీవ రెడ్డిగారు, మంత్రులు కోసు బ్రహ్మానందరెడ్డి, కొండా వెంకటరంగారెడ్డి, జె. వి. నరసింగారావులతో సమాలోచనలు జరిపారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కృషిచేస్తున్నారు.

## రాజమండ్రిలో శ్రీ శారదా మాత జయంత్యుత్సవం

రాజమండ్రి, డిసెంబరు 29 :— శ్రీ రామకృష్ణమఠం ఆవరణలో ఇటీవల స్వామినిర్వికల్పానంద అధ్యక్షతన శ్రీ శారదామాతి (శ్రీ రామకృష్ణ పరమహంస సతీమణి) 107 వ జయంత్యుత్సవం జరిగింది.

శ్రీ అమ్మల విశ్వ బాధ భాగవతగు శ్రీ రామకృష్ణ పరమహంస చరితను గానం చేశారు. శారదమంటలి సభ్యురాలు శ్రీ అవసరాల రామారావు అధ్యక్షతన సభ జరిగింది. స్వామి నిర్వికల్పానంద, డా॥ రాధాకుముదిముఖర్జీ, శ్రీమతి అగ్గిపల్లి వివేకానందదేవి, శారదామాతి పవిత్ర జీవితాన్ని వివరించారు.

## టెండరు నోటీసు

తెనాలి మునిసిపాలిటీ

ది 7-1-60 వ తేదీ సాయంత్రము 3 గంటల వరకు తెనాలి మునిసిపాలిటీ కమీషనరుగారిచే సీల్డు టెండర్లు కోరు పనిచేయుటకుగాను తీసికొనబడును. టెండర్లు దాఖలుచేయగోరువారు పనిని విషయమునకు కావలసిన వివరములను ఆఫీసు పనిచేయు వేళలందు మునిసిపల్ ఇంజనీయరుగారిచే పొందవచ్చును.

పనుల మొత్తము 6. ఎస్టిమేటు మొత్తము రు. 23,150/-లు.

ఎస్. రామమూర్తి, కమీషనరు. మునిసిపల్ ఆఫీసు, తెనాలి. 25-12-59.

## శాఖహస్తి మున్సిపాలిటీ

తూచినుల ఉద్యోగములకు దరఖాస్తులు తే 11-1-1960 ది పా॥ 4 గంటలలోగా కార్యాలయ మున్సిపాలిటీ కమీషనరుగారిచే కోరబడుచున్నవి. అభ్యర్థులు ఉద్యోగమునకు తగిన అర్హతలు కలిగి యుండవలెను. ఈ దిగువ తెలిపిన జీతం స్కేలు, మామూలు అలవెన్సులన్ను యివ్వబడును.

| | |
|---|---|
| పేరు | సంఖ్య |
| హెల్తు అసిస్టెంటు మరియు జననమరణ రిజిస్ట్రారు | 1 పంలనకు మాత్రం. 45-2 85—1 |
| మోటర్ బిటీ అసిస్టెంటు | ఒక పంలనకు 85-2-55-1-65—1 |
| ఆయా | ఒక పంలనకు 12-½-16—1 |
| లోయర్ డివిజను క్లార్కు | 45-2-85—1 |

షరతు:- దరఖాస్తు ఫారములు ఈదిగువ విషయములతో కోరబడుచున్నవి.

1. పేరు, 2. జన్మించిన తారీఖు, 3. తండ్రిపేరు, 4. స్వగ్రామము, 5. విద్యా అర్హతలు, 6. కులము, 7. పెడ్యూల్డు కులము లేక పెడ్యూల్డు జాతి. వి. రాము.

కమీషనరు & స్పెషల్ ఆఫీసరు.

## ఇండియన్ నేవి

1960-61 కి కంట్రాక్టులు

1960 ఎప్రిల్ 1వ తేదీనుండి మార్చి 31 వ తేదివరకు యీ క్రింద తెలిపిన పనులకు వాని కొరకుగా తెలిపిన విలువలవరకు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లను 22-2-1960 తేదీవరకు కమాండోర్, ఈస్ట్ కోస్ట్, విశాఖపట్నంవారిచే దాఖలు చేసికొనబడును. ఇంగుకు అవసరమైన టెండరు ఫారములు, ఇతర వివరములు పిలిచిదనుండి పొందవలెను. టెండరుఫారములకు వ్రాయు దరఖాస్తు దాన్లు తాము యే పరకులు సప్లయి చేయగలదియు స్పష్టముగా తెలుపవలెను.

INS సర్కార్స్, విశాఖపట్టణమునకు:- సర్వీస్ పర్సనల్ కు యూనిఫారములు కుట్టియిచ్చుట రు. 35,000

సివిలియన్ పర్సనల్ కు యూనిఫారములు కుట్టియిచ్చుట రు. 600

తర్మపు పొదరతులకు మరామతులు రు. 17,800

కిక్ లేలిన్ ఉతుకుటకు రు. 1,000

గవర్నమెంటు బట్టలు ఉతుకుటకు రు. 500

తీరపు ఆహారపదార్థముల యార్డు. విశాఖపట్నమునకు:-

కొరపు పాముగ్రులు (కొండిమెంటు) సప్లయి రు. 28,400

కొయగూరలు, పండ్లు, బంగాళాదుంపలు, ఉల్లి గడ్డలు సప్లయి రు. 1,22,300

మాంసము, చేపలు, గ్రుడ్లు, కోళ్ళు సప్లయి రు. 1,95,000

బొగ్గు, సున్నము బంట చెరకు సప్లయి రు. 37,800

బిసి సప్లయి రు. 7,200

నేవల్ ఆర్మమెంటు డిపో, విశాఖపట్నం త్రాసులు తూనికల రిపేర్, ఒవర్ హోల్, మెయింటెనెన్సు పనులు రు. 1,440

DA-203(3)

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆబ్ స్ట్రాక్టు

ధర్మదాయ సంస్థలు - చిత్తూరుజిల్లా తిరుతని తాలూకా-ఇల్లత్తూరు గ్రామ ధర్మసత్రము-లోపభూయిష్ట నిర్వహణ-1951 మద్రాసు హిందూమతి, ధర్మదాయ సంస్థల చట్టములోని నిబంధనలను ఇందుకు అనువర్తింపజేయు విషయమై నోటీసు ప్రకటన.

హోం (ధర్మదాయములు-11) శాఖ జి.ఓ.(ఎంఎస్.) నెం.2624/17-11-59.

అపెండిక్స్ నోటిఫికేషన్

1951 మద్రాసు హిందూమతి ధర్మదాయములచట్టము (మద్రాసు ఆక్ట్ XIX ఆఫ్ 1951) యొక్క సెక్షన్ 3 సబ్ సెక్షన్ (1) ప్రకారము పొందిన అధికారములు ననుసరించి, ఆంధ్రప్రదేశ్ గవర్నరు సదరు చట్టములోని అన్ని నిబంధనలున్ను, దాని ననుసరించి చేయబడిన అన్ని విధులున్ను పై చిత్తూరుజిల్లా, తిరుతని తాలూకా, ఇల్లత్తూరు గ్రామ ధర్మసత్రమునకు వర్తింపజేస్తున్నారు.

## గొల్లపాలెం ప్రాంత పంచాయతీ సమితి

స్థాయిసంఘాల ఏర్పాటు

కాకినాడ, డిసెంబరు 28 : గొల్లపాలెం ప్రాంత పంచాయతీసమితి సమావేశం శ్రీ వి. సూర్య నారాయణరాజు అధ్యక్షతన జరిగినది. ఈకింది స్థాయి సంఘాలు ఏర్పాటైనవి.

వ్యవసాయవ్యవహారాల స్థాయి సంఘం : సర్వశ్రీ తిలాటం (శ్రీరాములు (బంగారుపూడి) యం. సత్యనారాయణ (పేరింగి) అదంట అప్పన్న (పెంద్ర), వల్లుతాతిబాబయి. (శిశుపురం), మీసాల సత్యనారాయణ (పేములవాడ) దుద్దుంపూడి సత్యనారాయణ (పెద్దాడ) గారలు.

సహకారం, తదితర వ్యవహారాల సంఘం : సర్వశ్రీ గండి అంజనేయులు (గొర్రిపూడి) దేవి శెట్టి పెద అప్పారావు, (కోరిపల్లి) వరాల నిరన్న (తిర్లంపూడి), చుంద్రుడు వెంకయ్య (చింతపల్లి), చెట్కాని గోవిందరావు (ఆర్యావటం) వెలుగుబంట్ల సత్యం (కూరాడ) గారలు.

విద్య, ఆరోగ్యం : (శ్రీమతి బాసం శెట్టి సత్యవతి (గొడ్డాటిపాలెం) సర్వశ్రీ పసర్కా విరస్వామి, కె. వెంకటేశ్వర చౌదరు (కైకవోలు) యం. వీరభద్రరావు (గొల్లపాలెం) వి. సోమరాజు. (కొండ్రేగుల) కొకర్లపూడి సీతారామరాజు (యండమూరు) గారలు.

రహదారులు వగైరా : సర్వశ్రీ జి. శ్రీరామారావు (పెనుగురుతు) అద్దంకి వీరరాజు (పంపర) యార్లగడ్డలక్ష్మన్న (పెదపూడి) వి. రామస్వామి (కుమారి పియం), పేడిశెట్టి నారాయణమూర్తి (కొంగోడు) కూరపాటి వెంకటరావు (పేరింగి) గారలు.

ఆర్థిక సంఘము : సర్వశ్రీ వి.వి. సూర్యనారాయణ (కూరాడ) కిరుదా సూర్యనారాయణ (పెద్దాపురపాడు), కెవు వీరభద్రరావు (కిరప) పుట్ల అప్పన్న (పెద్దాడ). తిలాటం వెంకయ్య (పేమర్లి), మెర్ల చిన వీరన్న (పేరింగి) గారలు. (స్వ. వి)

## విద్యుచ్ఛక్తి నీటి సప్లై

కార్మికుల కోర్కెలు

అలక్ష్యం చేస్తున్నందుకు

శ్రీమతి మణిబెన్ కారా విమర్శ

హైదరాబాద, జనవరి 1 : విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా, పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టు కార్మికుల కోర్కెలపట్ల అలక్ష్యం చూపుతున్నందుకు హిందీ మజ్దూర్ సంఘం ఉపాధ్యక్షురాలు కుమారి మణిబెన్ కారా విచారం తెలిపారు. పైన తెలిపిన కార్మికులు జనవరి 6 నుండి సమ్మెచేయాలని నిశ్చయించిన సంగతి తెలిసిందే.

కార్మికులంతా ఐకమత్యంగా వుండాలని బుధవారంనాడు కార్మికుల సభలో మాట్లాడు తూకుమారి కారా చెప్పారు.

"సరళ పెరుగుదలను అరికట్టేందుకు ప్రభుత్వం ఎట్లాంటి చర్యతీసుకోవటం లేదు. చౌకగా ఆహార పదార్థాలు సప్లయి చేయించాలనీ లేదా కరవు భత్యము హెచ్చించాలనీ కార్మికులు చాలా కాలం నుండి కోరుతున్నారు. అవసరం వచ్చినప్పుడు దేశాన్ని రక్షించటానికి కార్మికులు సిద్ధముగా వున్నారు. అయితే అలా లేని వున్నవారు ఏమి చేయలేరు." అని కుమారి కారా అన్నారు.

మజ్దూర్ సంఘము కార్యదర్శి శ్రీ ఎం. గోవిందాచారి కుమారి కారాకు స్వాగతముచెప్పారు.

## బందరులో కుష్ఠురోగ నివారణ వారోత్సవాలు

బందరు, డిసెంబరు 29 : పురపాలక సంఘ ఆరోగ్యశాఖ ఆధ్వర్యాన ఇటీవల ఇక్కడ జరిగిన కుష్ఠురోగ నివారణ వారోత్సవాలను జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీ సి. బి. ఎతిరాజులు ప్రారంభించారు.

ఈ సందర్భంలో ఏర్పాటైన సభకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సన్నాల గోపాలరావు అధ్యక్షతి వహించారు. కుష్ఠురోగ నివారణకు తగు ప్రచారం సాగించవలసిన ఆవశ్యకతను మూర్తి శ్రీయుతులు ఎతిరాజులు, కె. వెంకటమ్మ శాస్త్రి, కె. నరసింహారావు ప్రసంగించారు. శ్రీ ఎస్. ఎం. మూర్తుజా వందన సమర్పణం చేశారు.

## అష్టావధానము, ఆశుకవితా ప్రదర్శనం

కోట సోదరులకు

బిరుద ప్రదానం

మద్రాసు, జనవరి 2: గత మంగళవారం మీంజారుకు సమీపంలోని సుబ్బారెడ్డి పాలెంలో శ్రీ వెంకటేశ్వర క్లబ్ వారు సాహిత్య సభను ఏర్పాటు చేసి కోట సోదరకవులకు 'ఆశుకవి సామ్రాట్టులు' అనే బిరుదును ఇచ్చారు. సభకు మద్రాసు విశ్వ విద్యాలయం ఆంధ్ర శాఖాధ్యక్షులు శ్రీ నిడదవోలు వెంకటరావు అధ్యక్షతి వహించారు. శ్రీ డి. వి. సుబ్రహ్మణ్యం రెడ్డి సభను ప్రారంభించారు.

ఈ సందర్భమున కోట సోదరులు జయ ప్రదముగా అష్టావధానము చేశారు. శ్రీ జలగం సుబ్రహ్మణ్యం నాయుడు, సోదరకవులను సువర్ణ పతకములతో అదరించారు. క్లబ్ తరఫున శ్రీ యం. వెంకటకృష్ణ శర్మ కవి పాదగులకు అర్పి నూట పదహార్లు, శాల్వలు ఇచ్చి సత్కరించారు.

# క్రీడారంగం

## హైదరాబాదు చేతి ఆంధ్ర ఓటమి

### రన్ జీ ట్రోఫీ క్రికెట్ పోటీ:

### కృష్ణమూర్తి బౌలింగ్ ప్రతిభ

హైదరాబాదు, జనవరి 4 : రన్ జీ ట్రోఫీ క్రికెట్ టూర్నమెంటు దక్షిణమండలం రీగ్‌లో ఇక్కడి ఫతే మైదాన్‌లో సాగినపోటీలో ఆఖరి రోజు నేడు హైదరాబాదు ఐదు ఎనిమిది వికెట్ల లేదాతో ఆంధ్రను ఓడించినది.

నేడు మొదట ఆంధ్రజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 1-8 పరుగులకు అవుటు అయినది. హైదరాబాదు జట్టు రెండు వికెట్ల నష్టానికి 74 పరుగులుచేసి విజయం సాధించినది.

ఆంధ్ర రెండవ ఇన్నింగ్స్‌లో కె. వెంకటరమణమూర్తి పట్టుదలతో పరుగులు సాధించి 45 పరుగులు చేశారు. హైదరాబాదు ఆటగాళ్ళలో కృష్ణమూర్తి గొప్పగా బౌల్ చేసి 52 పరుగులకు ఆరు వికెట్లు తీసుకొన్నారు. జయరామ్ 38 పరుగులకు ముగ్గురిని అవుటు చేశారు.

స్కోరు వివరాలు :

ఆంధ్ర మొదటి ఇన్నింగ్స్—266, హైదరాబాదు మొదటి ఇన్నింగ్స్-332 (జయసింహం 124, అబీద్ అలీ 51; ఎస్. పి. కుమార్ 74 పరుగులకు నాలుగు.)

ఆంధ్ర రెండవ ఇన్నింగ్స్—జి. ఎస్. ఎస్. రాజు 27, కె. నాయుడు 0, కె. వి. రమణమూర్తి 45, పి. ఎస్. నాయుడు 16, ఎస్. పి. కుమార్ 11, బి. ఆర్. పటేల్ 0, ఎస్. రామారావు 2, కె. నజీరుద్దీన్ 5, కె. రాజగోపాల్ (నాట్ అవుటు) 15, కె. గోపన్న 2, ఎమ్. ఎమ్. హుస్సేన్ 2. ఎక్స్‌ట్రా 8, మొత్తం 168.

వికెట్లు నష్టమైనదశలు: 1-0, 2-40 3-69, 4 89, 5-92, 6-102, 7-114, 8-114, 9-126.

బౌలింగ్ వివరాలు :

| | |
|---|---|
| హాలీజ్ ఖాన్ | 9-3-15-0 |
| అమీర్ అలీ | 6-4-12-1 |
| కృష్ణమూర్తి | 30.1-11-52-6 |
| జయరామ్ | 27-9-38-3 |
| జయసింహం | 2-0-7-0 |
| వెంకటేశ్ | 1-0-1-0 |

హైదరాబాదు రెండవ ఇన్నింగ్స్-వెంకటేశ్ 5, అబీద్ అలీ 7, జయసింహం (నాట్ అవుటు) 40, శ్రీరామ్ (నాట్ అవుటు) 22. ఎక్స్‌ట్రా 0. మొత్తం రెండు వికెట్లకు 74.

వికెట్లు నష్టమైన దశలు: 1-6, 2-13.

బౌలింగ్ వివరాలు :

| | |
|---|---|
| ఎస్. పి. కుమార్ | 9-3-1-45-2 |
| కె. నజీరుద్దీన్ | 9-1-29-0 |

## డేవిస్ కప్ టెన్నిస్

తూర్పు మండలంలో

సింహళ భారతజట్లపోటీ

కలకత్తా జనవరి 3: ఈ ఏడాది డేవిస్ కప్ టెన్నిస్ టూర్నమెంటు దక్షిణ మండలం పోటీలలో పాల్గొనడానికి నిశ్చయించినట్టు, ఈ మండలంలో సింహళం భారతజట్లకు పోటీ జరుగుతుందని అఖిల భారత లాన్ టెన్నిస్ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ మంషేరి సింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

"తూర్పు మండలం మొదటి రౌండులో ఈపోటీని కొలంబోలో నిర్వహించడానికి సింహళం అంగీకరించినది. తేదీలను తిరిగి నిర్ణయించడానికి ఉభయ దేశాలకు అంగీకారమైన విధంగా నిర్ణయించడం జరుగుతుంది' దని ఆయన అన్నారు.

ఈపోటీ మార్చి 30 వ తేదిలోగా సమాప్తం కావలసి ఉన్నది.

ఇతర మండలాలలో వలెనే తూర్పు మండలానికి కూడా ఆటగాళ్ళ ప్రయాణ ఖర్చుల కొరకు నిధి ప్రారంభించే ప్రతిపాదనను అఖిల భారత సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం అంగీకరించినదని, నిధికి వివరాలు సేకరించి ఖర్చు పెట్టే బాధ్యతను భారతదేశానికి అప్పగించడం జరిగినదని శ్రీ మంషేరీ సింగ్ చెప్పారు.

పేపరులో యూరోపులో శిక్షణ పొందడానికి అవకాశం సంపాదించడానికి జూనియర్ ఆటగాళ్ళ బృందాన్ని పంపడానికి నిశ్చయించినట్లు కూడా ఆయన చెప్పారు. పేపర్ కప్ జట్టుకు ముగ్గురు ఆటగాళ్ళను ఎన్నుకొంటారు.

## సెమి ఫైనల్‌లో మహమ్మడన్స్

డ్యురాండ్ కప్ ఫుట్ బాల్:

యమనిచే 'హాట్ ట్రిక్'

న్యూఢిల్లీ, డిసెంబరు 4 : డ్యురాండ్ కప్ ఫుట్ బాల్ టూర్నమెంటులో నేడు మహమ్మడన్స్ స్పోర్టింగ్ క్లబ్ (కలకత్తా) జట్టు 6-3 గోల్స్‌తో గూర్ఖా బ్రిగేడ్‌ను సులభంగా ఓడించి సెమి ఫైనల్ రౌండు చేరుకొన్నది. మహమ్మడన్స్ తరఫున యమని వరుసగా మూడు గోల్స్ చేసి "హాట్ ట్రిక్" సాధించాడు.

ఆట ప్రారంభి మైన మూడు నిమిషాలకే యమని రెండు గోల్స్ చేశాడు. 16 వ నిమిషంలో రహ్మతుల్లా 'లాబ్' చేసిన బంతి అందుకొని మూడవ గోలు చేశాడు. ప్రథమార్థంలో నే మహమ్మడన్స్ పటిష్ఠ మూడు గోలు చేశారు.

ఉత్తరార్థంలో మహమ్మడన్స్ తరఫున ఉమర్, మూడవ చెరొక గోలు, గూర్ఖా బ్రిగేడ్ తరఫున లాహిరి, సిరి బహదూర్ చెరొక గోలు చేశారు.

సెమి ఫైనల్‌లో మహమ్మడన్స్‌కు తూర్పు బెంగాల్ క్లబ్ (కలకత్తా) జట్టుకు పోటీ జరుగుతుంది.

## మద్రాసు టెస్టు

గులామ్ అహ్మద్, పటేల్

పాల్గొనాలని విజ్ఞప్తి సూచన

కలకత్తా, జనవరి 4 : మద్రాసులో ఆస్ట్రేలియాతో జరగనున్న టెస్టులో పాల్గొనే భారత జట్టుకు జానూపటేల్ తోపాటుగా హైదరాబాదు 'ఆఫ్ స్పిన్నర్' గులామ్ అహ్మద్‌ను కూడా ఎన్నుకోవాలని సూచిస్తూ ఉత్తరప్రదేశ్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు మాజీ అధ్యక్షుడుఅయిన విజయనగరం మహారాజకుమార్ (విజీ) క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారి ఒకరికి లేఖ పంపారు.

"మద్రాసు కార్పొరేషన్ మైదానంలో లోగడ గులామ్ అహ్మద్ గొప్పగా ఆడినారు. గులామ్ జానూపటేల్, ఉమీగర్, రామ్ చంద్, వజ్రకర్ణ, బోర్డేల బౌలింగుపై ఆధారపడి, బాటింగుకు సిల్కా సింగును చేర్చుకుంటే భారతజట్టు ఏమైన సాధించే అవకాశం ఉంటుం"దని కూడా ఆయన వ్రాశారు.

## దక్షిణ రైల్వే గెలుపు

ఖర్గపూర్, జనవరి 4: అంతర్ రైల్వే హాకీ టూర్నమెంటు తొలిరౌండులో నేడు దక్షిణ రైల్వేజట్టు 6-1 గోల్స్‌తో రైల్వేబోర్డును అవలీలగా ఓడించినది.

## ఆంధ్ర బాడ్మింటన్

జట్టుకు సన్మానం

పాలకొల్లు, జనవరి 1: భీమవరంలో జరిగిన అయిదవ జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలలో చాంపియన్‌షిప్ గెలిచిన ఆంధ్రజట్టు గౌరవార్థం ఇక్కడి జాలీ బాడ్మింటన్ క్లబ్, కొస్మా వాలిబన్ క్లబ్ నిన్న విందు చేసినది. జ్యాడీషియల్ మాజిస్ట్రేటు శ్రీ పి. శాస్త్రులు నాయుడు అధ్యక్షతన జరిగింది.

ఆంధ్ర ఆటగాళ్లను శ్రీ ఇ. సూర్యనారాయణ సభాసదులకు పరిచయం చేశారు. ఆంధ్రజట్టును అభినందిస్తూ శ్రీయుతులు అగ్గిపల్లి సత్యనారాయణమూర్తి, డి. పేరుమల్లు (శాసనసభ సభ్యులు), పై. కామేశ్వరరావు, బి. వి. సుబ్బారావు ప్రసంగించారు.

ఆంధ్ర ఆటగాళ్లను గ్రామంలో ఊరేగించారు. (స్వ. వి.)

## పంచాయతీసమితులఎన్నికలు

కొందరు కాంగ్రెస్‌వారిపైచర్య

### ఖమ్మంజిల్లా కాంగ్రెసు నిర్ణయం

ఖమ్మం మెట్టు, జనవరి 1 : "ఇటీవల జరిగిన పంచాయతీ సమితుల ఎన్నికలలోనూ, జిల్లా పరిషత్తు ఎన్నికలలోనూ ప్రత్యక్షంగా కాంగ్రెసు నిబంధనలను ఉల్లంఘించినవారు ఇచ్చిన సంజాయిషీలు సంతృప్తికరంగా లేవు. ఈ సందర్భంలో శ్రీయుతులు చెరుకుపల్లి హనుమయ్య, అయితరాజు రామారావు, దామెర్ల ముకుందరావు, కందిబండ రంగారావు, మల్లవరపు వంకటేశ్వరరావు గారలను మూడు సంవత్సరాలు కాంగ్రెసు సంస్థనుంచి నిషేధించాలి. వారి సభ్యత్వాన్ని మూడు సంవత్సరాలపాటు రద్దుచేయాలి" అని ఖమ్మం జిల్లా కాంగ్రెసు కార్యవర్గం ప్రథమ సమావేశంలో తీర్మానించారు. శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షతి వహించారు. జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా స్వాగతం చెప్పారు.

వికేంద్రీకరణ విధానం అమలులోకి వచ్చినందున లభించే అధికారాలను వినియోగం చేయ్యాలనీ సంస్థను పటిష్ఠం చెయ్యాలనీ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వెంకటరావు అన్నారు. కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలకుసన్నిహితులుగా వ్యవహరించాలన్నారు.

శ్రీయుతులు కంగిపెల్లి వెంకటరామారావు, కొణిజేటి భాగభూషణం, దుగ్గిరాల రామిరెడ్డి, మొదలైనవారు కూడా ప్రసంగించారు.

గ్రామీణుల అవసరాలను కాంగ్రెసు కార్యకర్తలు ఉమ్మడి కృషిద్వారా సమకూర్చాలని శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ॥ శ్రీ॥ డా॥ శ్రీ పట్టాభి మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ సభ్యులు వారి ఆత్మశాంతికై మౌనప్రార్థన జరిపారు. సంతాప తీర్మానం చేశారు.

కాంగ్రెసు ప్రచారం విరివిగా జరపడానికి జిల్లాసంఘంపక్షాన, 'మన భూమి' అనే తెలుగు వారపత్రికను త్వరలో ప్రచురించాలనీ, యీ ప్రచురణకు సభ్యులు సంపూర్ణంగా సహకరించాలని మరో తీర్మానం చేశారు.

ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం ఈ జిల్లాలో నూతనంగా చేర్చిన భద్రాచలం, మణుగూరు తాలూకాల, కాంగ్రెస సంస్థ వ్యవహారాలను గురించి తీర్మానిస్తూ, ఈ రెండు తాలూకాల కాంగ్రెసు సంఘాలు కూడా ఖమ్మం జిల్లా కాంగ్రెసులో అంతర్భాగంగా వినం కొనడానికి సంపూర్ణాధికారం ప్రకటించారు.

శ్రీ హీరాలాల్ మోరియా వందన సమర్పణం చేశారు. (స్వ. వి.)

## స్వదేశీ వస్తువులకు ప్రోత్సాహం

ప్రజలకు మంత్రి భగవంత రావు విజ్ఞప్తి

తిరుపతి, డిసెంబరు 28 : ఖరీదు కొంచెం ఎక్కువఅయినాసరే దేశంలో తయారయ్యే వస్తువులనే ప్రజలుకొనాలే తప్ప దేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందవని చిన్న పరిశ్రమల మంత్రి శ్రీ అవసరాల భీకవంతిరావు మొన్న ఇక్కడి అన్నారు. కుటీర పరిశ్రమల కార్యకర్తలసభలో ప్రసంగిస్తూ జపానీయులను ఆదర్శంగా పెట్టుకుని మన దేశంలో ప్రజలు స్వదేశీ వస్తువులనే కొనటమని దీక్షవహించడం అవసరమన్నారు. ఇంకా యిట్లా చెప్పారు: కుటీర పరిశ్రమలన్నింటికీ కలిసి జిల్లాలలోనూ, రాష్ట్రం మొత్తంమీద సమాఖ్యను ఏర్పాటు చెయ్యాలంటున్నారు: దానికిబదులు పరిశ్రమవారీగా సమాఖ్యను యేర్పాటుచేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. వ్యాపారాన్ని అభివృద్ధిచేసే దృష్టిలో కార్యకర్తలు ఆలోచించాలి. ప్రభుత్వ సహాయం ఎప్పుడూ ఉంటుంది. అంచెలమైన ధన సహాయం సమాఖ్య సమకూర్చింది. లభించేబట్టు సక్రమంగా ఖర్చుయ్యేట్టు చూడవలసి ఉంటుంది.

ఆయే ప్రాంతాలలో ఏయే చిన్న పరిశ్రమలు ఏర్పాటుచేసే విలున్నదనే సర్వాప్తు చిత్తారు జిల్లాలో పూర్తి అయినది. దర్యాప్తు ఫలితాలను మీరు వాడుకోవాలి. పంజాబ్‌లో కుటీర పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందినవి. ముందుకు వచ్చినపని చేసే అలవాటు అక్కడి ప్రజలకు ఎక్కువ. మనరాష్ట్ర ప్రజలుకూడా అదృష్టిఅలవరచుకోవాలి.

బొంబాయి, మైసూర్ రాష్ట్రంలో మాదిరిగా పరిశ్రమలకు ధన సహాయం ఇచ్చేందుకు ప్రత్యేక బ్యాంకులు అవసరమని పరిశ్రమశాఖ సహాయ డైరెక్టరు శ్రీ ఆర్. వి. రావు అన్నారు. గిడ్డంగుల నిర్మాణంకూడా అత్యావసరమన్నారు.

పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య వ్యవహారం త్వరగా తెమిలే యేర్పాటు అవసరమని శ్రీ బి.కె. రామారావు చెప్పారు. శ్రీ ఎన్. గోపాల్ రెడ్డి ప్రసంగించిన తరువాతి శ్రీ భూపర్ల నాయుడు వందన సమర్పణ చేశారు.

## చర్మకార పారిశ్రామిక సహకార సంఘం

తిరుపతి, డిసెంబరు 28: తిరుపతి చేరువలో "ఆరుంతి చర్మకార పారిశ్రామిక సహకార సంఘానికి" మంత్రి శ్రీ ఎ. భగవంతరావు నిన్న ప్రారంభోత్సవం చేశారు. సభకు తిరుపతి పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. మునిరెడ్డి అధ్యక్షతి వహించారు. శాసన పరిషత్ సభ్యుడు శ్రీ కె. ఆదికేశవులు నాయుడు ప్రసంగించారు. సహకార సంఘాన్ని జయప్రదం చేయవలసినదిగా పారిశ్రామికులకు విజ్ఞప్తి చేశారు. (స్వ. వి)

## కేంద్ర పొగాకు మండలి

ఉపాధ్యక్షుడు

ఖమ్మంమెట్టు, జనవరి 1 : జిల్లా కాంగ్రెసు కార్యదర్శులలో ఒకరయిన శ్రీ తోటకూర వెంకటప్పయ్య కేంద్ర భారతి పొగాకు మండలి ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు. ఈ పదవిని విశ్వ విద్యాలయం సెనేట్ లో వీరు సభ్యులు కూడా. కొత్తి పదవిని శ్రీ వెంకటప్పయ్య స్వీకరించబోతున్న సందర్భంలో మొన్న సన్మానసభ జరిగినది. సభికులకు శ్రీ వెంకటప్పయ్యగారు శ్రీ హిరీలాల్ మోరియా పరిచయం చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వెంకటరావు తదితరులు పింగళులో పాల్గొన్నారు. సన్మానానికి సముచిత రీతిన శ్రీ వెంకటప్పయ్య కృతజ్ఞత చెప్పారు. (స్వ. వి.)

## చేనేత వస్త్రాలకు ధరలహామీ, సబ్సిడీల సౌకర్యం ఉండాలి

### భారత చేనేతకాంగ్రెస్ సూచన: మరమగ్గాల పథకాన్ని విరమించాలని విజ్ఞప్తి

లక్నో, జనవరి 4 : పూర్తి పనిచూపుతూ ఆర్థికశక్తిని పెంచగల మేలురకం మగ్గాలద్వారానూ, నూలు, చేనేతవస్త్రాల అమ్మకంలో వచ్చే నష్టాలను భర్తీచేయగల సబ్సిడీలద్వారానూ, చేనేతవస్త్రాల ధరల మద్దతు పథకంతోను చేనేత పరిశ్రమ అభివృద్ధిచేయాలని అఖిలభారత చేనేతకాంగ్రెస్ మహాసభవారు నేడు తీర్మానించారు.

పవర్ మగ్గాలను పెంచాలని ప్రభుత్వం తలపెట్టిన పథకాన్ని విరమించాలనికూడా విజ్ఞప్తి చేశారు. మేలురకం చేనేతమగ్గాలద్వారా కోటిమంది చేనేత వారికి పూర్తిపని చూపాలని, ఆర్థికశక్తిని పెంచాలనికూడా సూచించారు.

రాష్ట్రీ చేనేత సహకార సంఘాలు నూలు, చేనేత వస్త్రాల విక్రయంలో వస్తున్న నష్టాలను భర్తీ చేయడానికి పూర్తిగా గానీ, కొంతవరకుగాని సబ్సిడీ యివ్వాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. చేనేతవస్త్రాలకు: రలముద్రకు పన్నికం ప్రదేశ పెట్టాలని, చేనేతకార్మికులలో హెచ్చు కొలంమార్యంవున్నా. పరలు మంపిగిస్తున్నా ప్రభుత్వంమిగులు వస్త్రాలను కొనాలని కూడా వాదించారు.

చేనేత పరిశ్రమకు అవసరమైన నూలు సప్లయికి గాను చేనేత సహకారసంఘాల యాజమాన్యాన ప్రతిరాష్ట్రంలోను తగినన్ని నూలు మిల్లులు ఏర్పాటు కావాలన్నారు. తృతీయ ప్రణాళిక కాలంలో చేనేతరాష్ట్రాలలోను చేనేత కాలనీలు కనీసం పదహేను చొప్పున నిర్మించాలన్నారు.

అవసరమైన శాసనంద్వారా అఖిల భారత చేనేత సలహా బోర్డును ఇట్టబద్ధమైన సంస్థగా చేయాలని సూచించారు. చేనేతవారి కోర్కెలను కేంద్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖామంత్రికి వివరించడానికిగాను శ్రీ ఎన్. జి. రంగా నాయకత్వాన ఒక ప్రతినిధివర్గాన్ని పంపించాలనికూడా తీర్మానించారు.

## భగ్గేశ్వరం చేనేతవారి

ఇళ్ల మరమ్మతు

రు 30,000 మంజూరు

పాలకొల్లు, జనవరి 2: చేనేత పారిశ్రామికులకు చెందిన 30 ఇండ్లను బాగుచేయించడానికి లేదా తిరిగి కట్టేందుకు రు 10,000 సహాయంగానూ, రు 20,000 అప్పుగానూ భగ్గేశ్వరం లోని శ్రీ కోటేశ్వర చేనేత పారిశ్రామిక సహకారసంఘానికి ప్రభుత్వం మంజూరు చేసింది. సెన్సునిధి లోంచి ఈ డబ్బు మంజూరయినది. ఇప్పటి పూరిండ్లను పెంకుటిండ్లుగా ఈ డబ్బులో నిర్మిస్తారు. (స్వ. వి.)

## నూలు ధరల అదుపు

రాష్ట్రీ చేనేత కాంగ్రెసు

విజ్ఞప్తి

మంగళగిరి, జనవరి 4 : నూలు ధరలు నానాటికి విపరీతంగా పెరిగిపోతున్నందున చేనేత పరిశ్రమకు విపత్కర పరిస్థితి ఏర్పడిందనీదీనిని నివారించడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలనీ రాష్ట్రీ చేనేత కాంగ్రెసు కార్యవర్గం ఇటీవల ఇక్కడి సమావేశమై విజ్ఞప్తి చేసింది.

సమావేశానికి శ్రీ కొణిన బసవరాజు అధ్యక్షతి వహించారు. శ్రీయుతులు ప్రకాశ కోటయ్య, దామర్ల రమాకాంతరావు, బి. కుమారస్వామి, కె. వెంకటరత్నం, ఎ. సుబ్బన్న, ఆర్. జగన్నాథరావు, ఇనుమర్తి వీరభద్రరావు, ఆకుల కోటయ్య మొదలైనవారు హాజరయ్యారు.

అవసరాలకుమించి మిల్లు వస్త్రాలను ఉత్పత్తి చేయనివ్వడంవల్ల చేనేత వస్త్రాలకు గిరాకీ లేకుండా పోతోందనీ, ముడి వస్తువుల ధరలు పెరగటంతో పాటు చేనేత వస్త్రాల ధరలు కూడా పెంచే వీలులేక చేనేత పారిశ్రామికులు తమ కూలీని తగ్గించుకోవలసి వస్తోందనీ సమావేశం విచారించింది. ఆంధ్ర చేనేత సహకార సంఘం వస్త్రాల కొనుగోలు విధానం ప్రాథమిక సంఘాలకు ప్రయోజనకరంగా ఉండాలని సూచించింది.

చే

# ఆంధ్రలో చెరకుపంట; చక్కెర ఉత్పత్తి

**ముఖ్యమైన వాణిజ్య పంటలలో చెరకు ఒకటి. జనవరి 4 మొదలు వాల్తేరులో ఈపంట పరిశోధనలలో, అభివృద్ధి వ్యవహారాలలో పనిచేసే అఖిలభారత కార్యకర్తల సమావేశం జరుగుతున్నది. ఆ సందర్భంలో మనరాష్ట్రంలో చెరకుపంట స్థితిగతులను వివరించే ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము.**

ప్రపంచమంతటా మొత్తం 150 లక్షల ఎకరాలలో చెరకు సాగవుతున్నది. ఇందులో 50 లక్షలు ఎకరాలుకంటే కొంచెం ఎక్కువ భూమిలో భారతదేశంలో చెరకుతోటలు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 1,89,600 ఎకరాలలో అంటే భారతదేశంలో చెరకు సాగయ్యే మొత్తం భూమిలో నూటికి 3.8 వంతుల భూమిలో చెరకు తోటలు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చెరకు పండించే భూమి 2,80,00,000 ఎకరాలలో చెరకు సాగయ్యే భూమినూటికి 0.68 వంతులు మాత్రమే. ఆంధ్రప్రదేశ్‌లో చెరకు సాగయ్యే జిల్లాలలో శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయ గోదావరిజిల్లాలు, కృష్ణా, గుంటూరు, అనంతపురం, నిజామాబాద్, మెదక్ జిల్లాలు ప్రధానమైనవి. వీటిలో ఒక్కొక్క జిల్లాలో 5,000 ఎకరాలకంటే ఎక్కువ భూమిలో చెరకు తోటలున్నవి. ఒక్క నిజామాబాదు జిల్లాలో సుమారు 85,800 ఎకరాలలో చెరకు సాగు అవుతున్నది. రాష్ట్రంలో చెరకు సాగుఅయ్యే జిల్లాల్లో ఇదే ప్రధానమైనది.

ప్రత్యేక వాతావరణ, ఋతుమార్పు పరిస్థితులపై చెరకు సాగు ఆధారపడి ఉన్నట్లుతోస్తుంది. ఉత్తరాంధ్రకు కలిగి విశాఖపట్టణం జిల్లాల్లో పాలకు 40 అంగుళాలు- ఇంకా అంతకంటే ఎక్కువ వర్షం కురుస్తుంది. సంవత్సరం పొడవునా లాయకీగా వానకురుస్తుంది. ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలో సంవత్సరంలో చాలా భాగం నీళ్ళు పుష్కలంగా దొరుకుతవి. వాన కూడా బాగా కురుస్తుంది. మరి చిత్తూరు, అనంతపురం జిల్లాలలో చాలినన్ని నీళ్లు ఉండవు. అయినా ఆ భూములలో మరి రేపంటలవేసినా లభించని సకరలాభం వచ్చేంత చెరకు పండుతుంది. అంతే కాదు. వర్షాభావం కారణంగా మిగిలిన పంటలన్నీ పోయే రోజులలో చెరకు పంటఎంతో కొంత నిరాటంకంగా ఇస్తుంది. మొత్తంపంట అంతా పాడవకుండా ఎన్నడూ జరగదు. నిజామాబాదు జిల్లాలో చెరకు తోటలకు విడవకుండా నీళ్ళు పుష్కలంగా లభిస్తవి. మెదక్ జిల్లాలో చెరకు తోటలకు బావులనీళ్ళూ, చెరువుల నీళ్ళూ లభిస్తవి.

## ఉత్పత్తి, వినియోగం

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 65,58,000 టన్నుల చెరకు పండుతుందని అంచనా. ఇందులో 1957-58 లో 15,68,514 టన్నుల చెరకును (తెల్ల) చక్కెర తయారు చెయ్యడానికని గానుగాడినట్లు అంచనా. 6,56,800 టన్నుల చెరకును విత్తనాలవంటి అవసరాలకు వాటాయించారు. మిగతా చెరకును బెల్లం తయారుచేసేందుకు ఉపయోగించారు.

ప్రస్తుతం రామ్రింలో మొత్తం 11 చక్కెర ఫ్యాక్టరీలు పనిచేస్తున్నవి. ఋతువులో ఎంతకాలం పనిచేసే పరిస్థితి ఫ్యాక్టరీని ఈ లెక్కలో చేర్చలేదు. బొబ్బిలిలోని చక్కెర ఫ్యాక్టరీ 1934 లో పని ప్రారంభించినది. రామ్రింలో పని ప్రారంభించిన మొదటి చక్కెర ఫ్యాక్టరీ అది. ఆ తరువాత 1935 లో తుమ్మపాల, ఏటికొప్పాకలలో చక్కెర ఫ్యాక్టరీలు యేర్పడినవి. ఆ మరుసటి సంవత్సరం పుయ్యూరు చక్కెర ఫ్యాక్టరీ యేర్పడినది. నిజామ్ చక్కెర ఫ్యాక్టరీలోని మొదటి విభాగం 1938-39 లో పని ప్రారంభించినది. 1940 లో సీతానగరం చక్కెరఫ్యాక్టరీ యేర్పడినది. 1943 లో సామర్లకోట చక్కెర ఫ్యాక్టరీలో చెరకును గానుగ ఆడడం ప్రారంభమైనది. పిఠాపురం చక్కెర ఫ్యాక్టరీ 1950-51 లో ఉత్పత్తి ప్రారంభించినది. ఆ మరుసటి సంవత్సరం ఆంధ్రా సుగర్స్ సంస్థ తాలూకు చక్కెరఫ్యాక్టరీ పని ప్రారంభించింది. నిజామ్ చక్కెర ఫ్యాక్టరీలోని రెండవ విభాగంకూడా 1951-52 లో పనిప్రారంభించింది. ఏటికొప్పాక చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యపు వ్యవహారాలలో కి దార్లపూడిలో సహకార చక్కెరఫ్యాక్టరీ 1951-52 లో ప్రయోగంగా పనిచేసింది. ఆ మరుసటి సంవత్సరంనుంచీ మామూలుగా పనిచేయ వారంభించినది. గుల్లపల్లి, నగరం లలో నివి చక్కెర ఫ్యాక్టరీలు 1957-58 ఋతువులో ఉత్పత్తి ప్రారంభించినవి. వీటిలో ఒక్కొక్కటి రోజూ 11,700 టన్నుల చెరకు గానుగ ఆడగలదని తెలుస్తున్నది.

## ఇంకా నాలుగు ఫ్యాక్టరీలు

పైన వివరించిన చక్కెర ఫ్యాక్టరీలు కాక తూర్పుగోదావరి జిల్లా పల్లారులో ఒక చక్కెరఫ్యాక్టరీ యీ ఋతువులో 1959-60 లో పని ప్రారంభించనున్నదని అనుకొంటున్నాము. వచ్చే రెండు సంవత్సరాలలో చోడవరం, ఆనందాల కూడ, చిత్తూరులలో మూడు చక్కెర ఫ్యాక్టరీలు ఏర్పడనున్నవి. ఈ పాటికి ఫ్యాక్టరీలు కలిసి రోజుకు 3800 టన్నుల చెరకు గానుగ ఆడగలుగుతవి. ఈ విధంగా ఇక రెండు సంవత్సరాలలో రామ్రింలో నివి చక్కెర ఫ్యాక్టరీలన్నీ కలిసి రోజుకు 15,600 టన్నుల చెరకు గానుగ ఆడే అవకాశం కనిపిస్తున్నది. ఒక్కొక్క ఋతువులో 140 రోజులు ఫ్యాక్టరీ గానుగ ఆడుతుందనే లెక్కన మొత్తం యీ ఫ్యాక్టరీలన్నింటికీ కలిసి 21,70,000 టన్నుల చెరకు అవసరమవుతుంది.

రామ్రింలో చక్కెర ఉత్పత్తి ఇటూ జరుగుతుందని ఖచ్చితంగా చెప్పలేం. 1954-55 నుంచి 1958-59 దాకా చక్కెర ఫ్యాక్టరీలను గురించి ఇంకా ఇక్కడక్కడ వివరాలలో కనిపించదు. 1954-55 లో దేశం మొత్తానికి 10.27 వంతులు చక్కెర దిగుబడి కాగా, 1958-59 లో మొత్తానికి 9.48 వంతుల దిగుబడిమాత్రమే అయినది. 1954-55 లో పగటున చెరకుదిగుబడి మొత్తానికి 10.27 వంతులు ఉండగా 1956-57 లో 9.88 వంతులకు తగ్గినది. ఆ తరువాతి రెండు సంవత్సరాలలో దిగుబడి కొంచెం తగ్గింది. గత వాలుగు సంవత్సరాలలో రామ్రింలో తయారయిన చక్కెర పెరుగుతూవచ్చినా వాలుగవ సంవత్సరంలో తగ్గింది. 1957-58 లో తయారయిన మొత్తం చక్కెరలో నూటికి 20 వంతులు 1958-59 లో తగ్గింది.

రాష్ట్రంలో సాధ్యమైనంత ఎక్కువ చక్కెర ఉత్పత్తి అయేటట్టు చెయ్యాలంటే 1957-58 లో కంటే 1958-59 లో ఉత్పత్తి తగ్గడానికి కారణాలేమిటో పరిశీలించి, అయా తక్కువకు సరిపడా చేయడమవసరం. రాష్ట్రీయ వ్యవసాయశాఖ సూచించిన పద్ధతులలో ఆచరిస్తే చక్కెర దిగుబడి ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది.

నిజామ్ చక్కెర ఫ్యాక్టరీలో పదహారు పద్దెనిమిది వేల చెరకు గానుగాడుతారు. ఆ ఫ్యాక్టరీలో ఎక్కువ చక్కెర దిగుబడి కావడానికి ఇది కూడా ప్రధాన కారణమే. అంతే ఎక్కువ కేలం చెరకును తోటలో పెంచడం అనేక కారణాలవల్ల ప్రస్తుతం అంతే లాయకీ కాకపోవచ్చు. పంచవర్షపరమూ—పంచవర్షరంలో పుచెరుకు గానుగాడితూడా ఎక్కువ చక్కెర దిగుబడిని ఇచ్చు పద్ధతిని అవలంబించాలి. మరి ఆచరణసాధ్యమైన అటువంటి పద్ధతి తయారియ్యేదాకా, మేలిరకం చెరకు పండించేటట్టు వ్యవసాయదారులకు తగు ప్రోత్సాహం యివ్వడం తప్పదు. ఫ్యాక్టరీల యాజమాన్యులూ, ప్రభుత్వమూ పరస్పర సహకారంతో వ్యవసాయదారులకు అవసరాలను పరిశీలించి, చెరకు సాగుకు భాగా పెంపొందించడం సాధ్యమేనన్న నమ్మకం వ్యవసాయదారులకు కలిగించడంకూడా అవసరమే.

పరయిన ప్రణాళికను రూపొందించి అమలుజరిపితే ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా మంచిచెరకు పండేట్టు చేయవచ్చు; ఇంకా ఎక్కువ చక్కెర ఉత్పత్తి కావచ్చు. ఫ్యాక్టరీ పరిధిలోపల మాత్రమేకాక, శాస్త్రీయ దృష్టితో కూడా ఇంకా మంచిరకం చెరకును రైతులు పండించేటట్టు ప్రోత్సహించడమవసరం. ఎకరానికి విత్తనంతో ఎక్కువ మేలిరకం చెరకు పండించితే దిగుబడి ఎక్కువ, ఉత్పత్తి ఖర్చులు తగ్గుతవి. ఇటువంటి పద్ధతిలో చక్కెర తయారికి లభించడమేకాక ఉత్పత్తిఖర్చూడా పెరగకుండానికి, రైతులకూ ప్రయోజనకరంగా వుంటుంది.

## సాగుపద్ధతులు

పంట తగ్గకుండా పాకానికి చెరకు వచ్చేట్టు చేయడానికి విలువైన సాగుపద్ధతులున్నవి. తిరుగుడులో చేయవలసిన పనులు కొన్ని ఉన్నవి. బొబ్బిలి, సామర్లకోట, తణుకు, పుయ్యూరులలోని క్షేత్రాలలో అపనులను చేసి చూపిస్తున్నారు. తణుకులోని క్షేత్రం ఇటీవలనే యేర్పడినది. ఆ ప్రాంతంలోని చెరకు పెరుగుదలలో ఒక ప్రత్యేకత కనిపిస్తోంది. చాలా తోటలలో మొక్కకు ఆకులు అడుగుటివి అంతగా పెరగవు. దాని ఫలితంగా తీపి రసం ఎక్కువ చేరుతుంది. అయితే గడ బరువుగా ఉండదు. అంటే ఎకరానికి దిగుబడి కావలసినంత చక్కెర దిగుబడి కాదు. సాగు పద్ధతులు దిబ్బతిన్నకొద్దీ గానుగ ఆ ఫ్యాక్టరీలోకూడా చక్కెర దిగుబడి ఇటీవల తగ్గిపోతోంది. చక్కెర దిగుబడి పరిగ్గా ఉండాలంటే సాగుపద్ధతులను గురించి జాగ్రత్త వహించడమవసరం. రాష్ట్రీయ వ్యవసాయశాఖ సూచించిన పద్ధతులలో "ఉన్నాడే" పద్ధతిని అమలుజరిపితే చక్కెర దిగుబడి ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది.

ఎరువు ఎయ్యడం, నీళ్ళు పారకాలలో పెట్టడం ముఖ్యం. తిరుగుడులో వ్యవసాయదారులు ఈ పనులకు పెటుబడి పెట్టాలి. సులభపద్ధతిలో అప్పులుఇచ్చి, సరిగా ఎరువులను సప్లయి చెయ్యడం వంటి వాటిద్వారా వ్యవసాయదారులను ప్రోత్సహించాలి. చక్కెర దిగుబడి ఎక్కువ అయి ఇప్పటికంటే ఎక్కువ చక్కెర ఉత్పత్తి కావాలంటే వాణ్ణాన్ని బట్టి చెరకును రైతుచేత పండించి తగు అవలంబించాలి. మరి ఆచరణసాధ్యమైన అటువంటి పద్ధతి తయారియ్యేదాకా, మేలిరకం చెరకు పండించేటట్టు వ్యవసాయదారులకు తగు ప్రోత్సాహం యివ్వడం తప్పదు. ఫ్యాక్టరీల యాజమాన్యులూ, ప్రభుత్వమూ పరస్పర సహకారంతో వ్యవసాయదారులకు అవసరాలను పరిశీలించి, చెరకు సాగుకు భాగా పెంపొందించడం సాధ్యమేనన్న నమ్మకం వ్యవసాయదారులకు కలిగించడంకూడా అవసరమే.

ఎరువు ప్రణాళికను రూపొందించి అమలుజరిపితే ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా మంచిచెరకు పండేట్టు చేయవచ్చు; ఇంకా ఎక్కువ చక్కెర ఉత్పత్తి కావచ్చు. ఫ్యాక్టరీ పరిధిలోపల మాత్రమేకాక, శాస్త్రీయ దృష్టితో కూడా ఇంకా మంచిరకం చెరకును రైతులు పండించేటట్టు ప్రోత్సహించడమవసరం. ఎకరానికి విత్తనంతో ఎక్కువ మేలిరకం చెరకు పండించితే దిగుబడి ఎక్కువ, ఉత్పత్తిఖర్చులు తగ్గుతవి. ఇటువంటి పద్ధతిలో చక్కెర తయారికి లభించడమేకాక ఉత్పత్తిఖర్చూడా పెరగకుండానికి, రైతులకూ ప్రయోజనకరంగా వుంటుంది.

శ్రీ

శ్రీ డి. విశ్వనాథ రెడ్డి

[ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టరు; చెరుకు శాఖ కమీషనరు]

# సాంకేతిక రంగంలో సాధించే ఫలితాలు

## సామాన్యజన వినియోగానికి రావాలని ప్రధాని సలహా

బొంబాయి, జనవరి 5: శాస్త్రీయ, సాంకేతిక రంగంలో సాధించిన పరిణామాలు, గ్రామాల్లోవుంటున్న సామాన్య మానవునికి చేరేటట్లు కృషి చేయవలసి వున్నదని, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ సూచించారు.

దేశంలోని వివిధ సాంకేతిక సంస్థలలోను తీవ్రతర పరిశోధన కేంద్రాలలోను అద్భుతమైన పని జరిగిందని అయితే గురుదృష్టి కొత్తది, యీ పరిణామాలు సామాన్య జనానికి చేరలేదని. బొంబాయి విశ్వవిద్యాలయం తాలూకు రసాయనిక (కెమికల్ టెక్నాలజీ) శాఖ రజతోత్సవాలకు ప్రారంభోత్సవము జరుపుతూ ప్రధాని చెప్పారు.

ఈ మారిన భావాలు మన జనానికి తెలియాలనే దృష్టితో, ఈవిషయాన్ని నేనెప్పుడూ మాసుతున్నాను. ఈ సాంకేతిక అభ్యున్నతి మూలంగా సామాన్యన్యకికి ఏ విధంగా ప్రయోజనం కలుగుతుంది అనేది మనము ఆలోచించవలసి వుంది. భారతదేశంలో మాటికి 20 మాత్రమే పనకాలు. ఈ ఆధునిక సాంకేతిక పరిణామాలు గ్రామాలకు చేరినప్పుడే భారతదేశం సాంకేతికయుగంలో ప్రవేశించిందని చెప్పటానికి వీలుంటుంది.

నేటి ప్రజలు, అణువు గాన్ని గురించి, జెట్ యుగాన్ని గురించి మాట్లాడుతున్నారు. భారతదేశం ఇంకా ఆ స్థితికి చేరుకోలేకపోయినప్పటికీ, త్వరలోనే మనదేశంకూడా జెట్ విమానాలను తయారు చేయగలదని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను. ఈ ఆధునిక యుగంలో అభివృద్ధి అనేది త్వరత్వరగా సాగిపోవలసి ఉన్నది. దీనికి ఈ విషయంలో కొంత అభివృద్ధికూడా జరిగింది.

చిన్న చిన్న సాంకేతిక పరిణామాలను ఏ విధంగా ప్రోత్సహించి ఆదరణలో పెట్టాలా అన్నది ప్రధానమైన విషయం. అవి పరిపక్వం ఉండి, ప్రజల జీవనప్రమాణాన్ని హెచ్చించటానికి తోడ్పడుతూ ఉండాలి.

కార్లు, ఇంకా అలాంటి పెద్ద పెద్ద వస్తువులు కావాలని ప్రజలు మోజుపడటంలేదు. వారికి తక్షణం కావలసినది చౌకగా ఇళ్ళు, బాగా నీటిసరాయి, ఈ మొదలయినవే.

ఈ మార్పులు భారతదేశానికివచ్చి, వెనుకటి జీవితపంథాను త్వరలో మార్చివేస్తుందంటే ఎంత ఆశ్చర్యం వేస్తున్నది. కొంతట్టి ఇలాంటి సంస్థలు కేవలం విద్యాసంగంలోనే కాకుండా జాతిని పునర్నిర్మాణం చేయటంలో కూడా ప్రముఖపాత్ర వహిస్తాయని నేనుగట్టిగా చెపుతున్నాను

శాస్త్రజ్ఞులు పరిశోధనా కేంద్రాల్లో కృషి చేసి నూతన పరిణామాలు సాధించారు. ఈ శాస్త్రీయ, సాంకేతిక విలువలను పల్లెప్రజలలో వ్యాపింప చేయటానికి ఇతరులు ముందుకు రావలసి ఉంది.

ఈ సందర్భంలో ఏర్పాటైన శాస్త్రీయ పరిశోధనాలు, పరిశ్రమల ప్రచారానికు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేర్, ప్రారంభోత్సవం జరిపారు.

## ప్రారంభోత్సవాలు చేయటమేనా?

### శ్రీ నెహ్రూ చలోక్తి

బొంబాయి, జనవరి 5: అట్టేచూస్తే ప్రారంభోత్సవాలు చేయటమే తమ పనా అని అనిపిస్తోందని శ్రీ నెహ్రూ ఇవ్వాళ అన్నారు.

శ్రీ నెహ్రూ నేడిక్కడ భారతీయ సైన్సు కాంగ్రెస్ 47-వ మహాసభలూ, ఆ మహాసభ సందర్భంలో ఏర్పాటయిన సభకి పిమ్మట బొంబాయి విశ్వవిద్యాలయ కెమికల్ టెక్నాలజీశాఖ రజతోత్సవానికి ప్రారంభోత్సవాలు జరిపారు.

ఆఖరిమాట మాట్లాడుతూనే, ఒక్కరోజులో మూడు ప్రారంభోత్సవాలు చేయటంచూస్తే తమకిటా అనిపిస్తోందని శ్రీ నెహ్రూ చలోక్తిగా అన్నారు.

## ఒంగోలులో కుష్ఠు నివారణ ప్రచారం

ఒంగోలు, డిసెంబరు 31: పురపాలక సంఘ ఒంగోలు ఆరోగ్యశాఖ ఆధ్వర్యాన కుష్ఠు రోగనివారణ ప్రచారవారం సందర్భంలో డాక్టరు జి. రాఘవాచార్య అధ్యక్షతన సభ జరిగింది. పురపాలక ఆరోగ్యశాఖాధికారి స్వాగతం చెప్పారు. డాక్టరు సి. రామకృష్ణ, డి. రాఘవాచార్యులు ప్రసంగించారు. కుష్ఠు అనేది వాతావరణం వల్ల జబ్బుకాదనీ, రాకుండా జాగ్రత్త పడవచ్చు అనీ వివరించారు. ఈ వ్యాధిని ఆరంభంలో పెట్టేందుకు ప్రజల సహకారంతో ఇంకా ఎక్కువ కేంద్రాలను ప్రభుత్వం యేర్పాటు చేయడం అవసరమన్నారు. వ్వ. వి.

# బెంగుళూరు కాంగ్రెస్ మహాసభలు

## భోజన, వసతి సదుపాయాలకు చార్జీలు

హైదరాబాదు, జనవరి 5: బెంగుళూరులో జరుగనున్న కాంగ్రెసు మహాసభలకు భోజరయ్యేవారు, ప్రవేశంకోసం, భోజనవసతి సదుపాయాలకోసం దిగువ రుసుములు చెల్లించాలని అహ్వానసంఘం నిర్ణయించినట్లు ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. బి. రాజు ప్రకటించారు.

విషయ నిర్ణయసంఘ సమావేశానికి: సీజను టిక్కెట్లు - ప్రజలకు రు 10, నిర్ణయపత్రాలు పొందిన కాంగ్రెసు కార్యకర్తలకు రు 5; మహాసభకు సీజను టిక్కెట్టు - ప్రజలకు రు 5 (విడిగా అయితే రోజుకు రు 2), కార్యకర్తలకు రు 3; వసతి సదుపాయాలు: సీజను టిక్కెట్టు-ప్రతినిధులకు రు 5, కార్యకర్తలకు రు 3; భోజనం (ఉత్తరదేశం పద్ధతిలోగానీ, దక్షిణదేశం పద్ధతిలోగాని): తిపాకు 1 రూపాయి; ఉపయోగ ఫలహారం-3రు నయా పైసలు.

మహాసభలకు హాజరు కాదలచిన కార్యకర్తలు జిలా కాంగ్రెసుసంఘాల నుంచి ధృవపత్రాలు పొందాలి. వసతి సదుపాయాలు కావలసి ఉన్న ప్రతినిధులు మహాసభ వసతి సదుపాయాల సంఘం కార్యదర్శికి (లేన్ కోర్బ్స్‌రోడ్డు బెంగుళూరు - 1) వెంటనే తెలియజేయాలి.

## ఈశాన్యఏజెన్సీలో రహదార్ల అభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 2: భారత ఈశాన్యసరిహద్దుల్లో ఈమధ్యను పంపించిన సరిహద్దు సంఘటనల దృష్ట్యా రహదార్ల అభివృద్ధికి, విమానాశ్రయాల నిర్మాణానికి అనుగు ప్రతిపాదనలను, ఈశాన్య ఏజెన్సీప్రాంతాల అధికారి శ్రీ ఎన్. కె. రుస్తుంజీ ప్రణాళికా సంఘానికి సమర్పించారు. అక్కడ ఉద్దేశించిన దానికంటే హెచ్చుమొత్తాలు ఖర్చు చేయవలసిన ఈ ప్రతిపాదనలవిషయాల పై వచ్చే వారంలో ఇక్కడ చర్చలు జరుగుతాయి. ఈసందర్భంలోనే శ్రీ రుస్తుంజీ నేడిచ్చటికి వచ్చారు.

హైదరాబాద్, డిసెంబరు 31: డివిజనల్ ఫారెస్టు ఆఫీసునుతాండూరు నుంచి చిలకూరు బాలాజీకు మార్చడమైనది. 'డివిజనల్ ఫారెస్టు, ఆఫీసు, చిలకూరు 'బాలాజీ' అనే పేరుతో జనవరి 2వ తేదీ నుండి చికోరాబాద్ నుంచి పనిచేస్తుంది.

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీసు

సంపూర్ణ రామేశ్వరయాత్ర

26-1-60 తేదీన తిరుపతినుండి యాత్ర బయలుదేరును.

4-2-60 రథసప్తమి పర్వదినమునాడు, రామేశ్వరంలో బంగారుపల్లకి, నెండి వృషభవాహన మహోత్సవము చూచి తరించుటకై ఈ యాత్రని ఏర్పాటుచేయబడినది.

50 క్షేత్రములు, రు 125/-లు అన్నిఖర్చులతో సహా

వివరములకు: కె. యస్. చౌదరి, బి. ఎ., తిరుపతి, చిత్తూరు జిల్లా.

గేరేజీల గమనికకు

(మల్టీ మాన్‌సన్ (స్వీడిష్)

మోటారు రీకండిషనింగ్ యంత్రములు, పనిముట్లు

* వాల్వ్ రీసీటింగ్ యంత్రములు
* స్టడ్ రిమూవర్
* వాల్వ్ రీఫేసర్స్
* యూనివర్సల్ ప్రిసిషన్ లైన్ బోరింగ్ యంత్రము
* వాల్వ్ సీటు గ్రైండింగ్ పనిముట్టు
* వాల్వ్ సీటు గ్రైండింగ్ కిట్
* సాండర్ పాలిషర్
* సెంట్రిఫ్యూగల్ రీబిలిటింగ్ యంత్రము
* సాండర్ గ్రైండర్స్ వగైరా

సిద్ధముగానున్న స్టాకునుండి రాబోవు దిగుమతులనుండి లభించును.

జే. బి. అద్వాని & కంపెనీ

ప్రైవేట్ లిమిటెడ్.

లోన్‌స్క్వేర్, బ్రాడ్‌వే, మద్రాసు-1; మట్టన్‌చేరి, కొచ్చిన్-2.

ట్రేడ్‌మార్కు హెచ్చరిక నోటీసు

ఇందుకు సంబంధించిన వారందరికి.

యీ నోటీసుద్వారా తెలియపర్చడమేమనగా-పైన గుర్తింపబడిన, "అల్విటోన్" అను పేరుగల ట్రేడ్ మార్కు, 1940 ట్రేడ్ మార్కుల చట్టము ప్రకారం, ఆల్ ఇండియా పద్ధతిన నెం. 170113 గా, 1942 ట్రేడ్ మార్కుల నిబంధనలోని IV షెడ్యూలు క్లాస్ 5 లో వివరింపబడినట్లు, అశక్తుల ఆహార పదార్థముగా గుర్తింపబడి, మా క్లయింట్లగు

మెసర్సు ఆల్విటోన్ లేబరేటరీస్

ట్రంక్‌రోడ్, సెంట్‌థామస్‌మౌంట్, మద్రాసు-16.

వారి పేర రిజిస్టరైనదనియు, పై రిజిస్టర్డు ట్రేడ్ మార్కును యితరు లెవరైన పై నరకులవంటి దానికి వాడినను, లేక దాని వర్ణరూపములోనైన ఇండియా మొత్తముపై యెచ్చట వాడినను, అట్టివారు మా క్లయింట్లను నదరు ట్రేడ్ మార్కు నాడుటకు గల స్టాచ్యూటరీ హక్కులకు భంగము కలిగించిన వారగుదురనియు, అందుచే వారిపై చట్టప్రకారం చర్య తీసికొనబడునదనియు, యిందువెంట తెలుపడమైనది.

కామత్ & కామత్

ట్రేడ్ మార్కు & పేటెంటు అటార్నీస్,

బొంబాయి మ్యూచుయల్ అనెక్సీ,

323, లింగిచెట్టివీధి, మద్రాసు-1

మీ భవనములు ఇప్పుడు పూర్తిచేయండి!




ఎసిసి సిమెంటు ఇప్పుడు ఎంత కావలసిననూ ఆంధ్రప్రదేశ్‌యందలి స్టాకిస్టులవద్ద కంట్రోల్ దరలకే దొరుకుచున్నది.

మీకు కావలసినంత సిమెంటును దిగువ నుదహరించబడిన గుంటూరు యందున్న ఏ. సి. సి. స్టాకిస్టుల వద్దనుండి గాని లేదా సిమెంటు మార్కెటింగ్ కంపెనీ, ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 66-ఎ రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ నుండి గాని మీరు తెప్పించుకోవచ్చును.

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

గుంటూరులోగల మా రిజిస్టర్డ్ స్టాకిస్టులు

ఆలపాటి రామామూర్తి అండ్ కో వర్తకులు, గుంటూరు - ఫోన్: 350 బ్రాంచి: బ్రాడీపేట, 5 వ. వీధి, మొదటి అడ్డరోడ్డు, గుంటూరు

హెడ్ ఆఫీస్: హార్డ్‌వేర్ మార్కెట్, విజయవాడ. ఫోన్: 197

ఎ. కామేశ్వర రావు వర్తకులు, బజార్ గుంటూరు.

బి. శేషగిరి రావు: గుంటూరు హెడ్ ఆఫీస్ బి. శేషగిరి రావు. విజయవాడ.

కోట పుల్లయ్య అండ్ సన్సు, ఏలూరు బజారు, గుంటూరు. ఫోన్ నెం. 337. బ్రాంచి: పట్నం బజారు, గుంటూరు. కెనాల్ రోడ్డు, విజయవాడ.

కొల్లిపర హనుమయ్య, బండల వర్తకులు, గుంటూరు

SISTA'S—CMI-308-TEL

## గంటల పంచాంగం

వికారినామ సం॥ పౌష శు॥ అష్టమి 1960 సం॥ జనవరి 6 బుధవారం ఉ॥ అష్టమి 18-6 రేవతి 17-38 వర్జ్యం లేదు.
శు॥ నవమి జనవరి 7 గురువారం గు॥ నవమి 15-2 అశ్విని 20-6 వర్జ్యం 15-42 ల 17-28 కు.


# ఆంధ్రపత్రిక

ఒప్పలేయని యొనరించిన
కరవరి ఉత్తమము తన మనంబున కగు ఈ
పొందంబు నవి పీయుకువికి
కరాయితము పరమదర్శనతమం తెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ పౌష శు॥ అష్టమి
బు ధ వా ర ం


## సహకార సేద్యం: ప్రభుత్వానికి సిఫార్సులు

వ్యవసాయాన్ని మరమ్మత్తు చేయాలని దేశంలో కొందరికి పట్టిన చాదస్తాలలో, సహకార వ్యవసాయం ఒకటి. వ్యవసాయ విధానాన్ని సహకార పద్ధతిలో పునర్వ్యవస్థీకరిస్తే నిజంగా ఖండాలుగావున్న కమతాలలో పనులు సంఘటితమై, అధునాతనమైన పద్ధతులలో సేద్యం సాగించడం సాధ్యంకాదన్న సమ్మతం వీరిలో ఏర్పడి బలపడి పోయింది. ఇందులో విచిత్రం ఏమిటంటే ఈ భావం రైతులలోగాక, రైతులు కాని వారిలోనే కల్గి రైతులమీద బలవంతంగా ప్రయోగించడం జరుగుతున్నది. ఇందుకు ఇతర దేశాలలో ఉదాహరణలు వున్నవిగాని, అవి కమ్యూనిస్టు దేశాలలో మాత్రమే కన్పిస్తున్నందువల్ల ఆ దేశాలలో అందుకు అనుసరిస్తున్న పద్ధతులు అనుసరించకుండా ఈ సహకార సేద్యం ఇక్కడ సాధ్యం అవుతుందా అనే అనుమానం వీరికి కల్గకపోవడం విచిత్రం.

ప్రజాస్వామిక దేశాలలో రాజ్యాంగాలు ఆస్తి హక్కును గుర్తించవలసివుంటుంది; వ్యక్తి హక్కులను, వ్యక్తి ధర్మాన్ని ఆమోదించవలసి వుంటుంది. కమ్యూనిజంలో ఆస్తి అన్నది లేకుండా చేయడమే లక్ష్యం. ఆ ధర్మాన్ని అంగీకరిస్తేగాని ఈ సహకార వ్యవసాయంవంటి పద్ధతులు అక్కడ ఆచరణ యోగ్యాలు కావు. మహాత్మా గాంధీ కూడా ఒక విధంగా ఈ ధర్మాన్ని ఆమోదించే భూమి అంతా దేవుడిది అనే నినాదం ఇచ్చారు. భూమి దేవుడిది కావచ్చు కాని మనుష్యులు మాత్రం దేవుళ్ళు కారు. అందువల్ల ఆ ధర్మం, ఆ నినాదం వట్టి 'కుందేటి కొమ్ము' వలెగా నిల్చిపోతున్నవి.

కమ్యూనిస్టు దేశాలలో కూడా ఈ ధర్మం (ఆస్తి హక్కులేకుండా చేయడమన్నది) అసాధ్యమైన పని అని గ్రహించిన కారణంచేతనే కొన్ని హద్దులలో ఆస్తి హక్కును గుర్తించక తప్పనిసరి అవుతున్నది. అంతేగాక ఇప్పుడు రష్యాలో "లాభ దృష్టి" కృషికి ఒక ఉద్దీపనం అనే భావం కూడా పరిగణనకు వచ్చింది. ఈ పరిస్థితులలో మన దేశంలో, చరిత్ర చేత, అనుభవం చేత నిరుపయోగాలని తేలిపోయిన సిద్ధాంతాలను ఎందుకు ప్రవేశపెడుతున్నారో అర్థం కాగు. ఇందువల్ల ఏదో జరుగుతుందనే భ్రమ ఒకటి లేని పక్షంలో ఈ ఆలోచనలే రావు. ఇప్పుడు ఈ ఆలోచనలు మన దేశంలో పక్షంఖలంగా తల ఎత్తుతున్నవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనంతరామన్ సంఘాన్ని నియమించి సహకారవ్యవసాయం విధానం ఆచరణకు ఒక నివేదిక తయారుచేయించింది. అయితే పైన పేర్కొన్న ప్రధాన విషయాలు గ్రహించినట్లయితే, ఈ సిఫార్సులు ఎంత ఆచరణ దుస్సాధ్యాలో, సంప్రదాయ విరుద్ధాలో సులభంగా అర్థమవుతుంది. అనంతరామన్ సంఘం సిఫార్సులలో ఆస్తి హక్కును కాదనడం ఎక్కడ వున్నదని ఎవరైనా ప్రశ్నిస్తే వారికి అనలు విషయం అర్థంకాలేదనే అనాలి. ఒక రైతును తన భూమిని ఏదో ఒక యజమాని వర్గానికి అప్పగించమనడం అంతమేరకు ఆస్తి హక్కు వదులుకోమనడం గాక ఏమౌతుంది? ఆ విధంగా అన్యాక్రాంతంచేసిన భూమి మీద నుంచి వచ్చే ఫలసాయం పంపిణీలో రైతుమాట ఏమన్నా చెల్లుతుందా? ఆస్తి హక్కు పద్ధతిలో మార్పులు వస్తూనేవున్నవి గనుక ఇది సహజమేనని వాదించినా లాభం లేదు. ఆస్తి హక్కులో ఎన్ని మార్పులు వచ్చినా దానిని అనవసరంగా అన్యాక్రాంతంచేయడం అనే ఆలోచన ఇంతవరకు ఎక్కడా రాలేదు; రాదు. కమ్యూనిస్టు దేశాలలోమాత్రం ఆ సులు లేకుండా చేయడం వచ్చింది; దెబ్బతింది.

అదీగాక ఈ సహకార సంఘాలలో తరచుతూంను నిర్మాణించడంలో మళ్ళీ భేదాలు చూపిస్తున్నారు. సన్నకారు రైతులపొలాలను దేవమాన్యాల క్రింద జమకట్టినశాగు. దేవమాన్యాలతో, ప్రభుత్వ బలగర్లతో విటికి పొత్తు కలుపదలిచారు. అయితే సన్నకారు రైతు పొలాలన్ని ఒక్కచోటకి ఏకఖండంగా వుంటాయని ఎక్కడ వున్నది? ఆ పొలాలను సహకారసంఘాలలో చేర్చినందువల్ల ఆ పొలాలకుగాని, రైతులకుగాని కల్గే లాభం ఏమిటి?

'ఏ' తరగతి సహకార సంఘాలలో కొంచెం పెద్ద రైతులు మాత్రమే చేరవలసి వుంటుంది; చేరినతర్వాత వారు ఐదు సంవత్సరాలపాటు చూస్తూ కూర్చోవాలి. సహకారసంఘం యాజమాన్యంలో పుట్టే కలతలకు, విస్తరించే రాజకీయతంత్రాలకు తమ పొలాలనేగాక, బ్రతుకులనుకూడా ఆలవాలాలు చేసుకోవాలి. ఇప్పుడు దేశంలోవున్న సహకార సంఘాల యాజమాన్యం పద్ధతిని చూసి, అర్థం చేసుకుంటే చాలు దీని నిజస్వరూపం బోధపడుతుంది. ఆ తర్వాత ఆ రైతు ఆ సంఘం నుంచి తొలగిపోనే సంఘం ఏమౌతుంది? ప్రభుత్వం తన సిద్ధాంతాన్ని వదులుకుంటుందా? ప్రజాస్వామ్యాన్ని కుంఠితం చేస్తూ విధినిషేధాలు విధిస్తుందా?

అట్లాకాదు; సహకార వ్యవసాయపద్ధతివల్ల రైతుకు ఎంతో లాభం కల్గుతుంది అని వాదిస్తే ప్రభుత్వం ఇంతవరకు ఎక్కడైనా ఆ పద్ధతిలో వ్యవసాయాన్ని జరిపించి అది జయప్రదం అయినట్లు రైతుకు నిరూపించి వున్నదా? ఒక వేళ ఏ కొల్లేరుదగ్గరో, ప్రయోగాత్మకంగా కొంత కృషి జరిగినా అందులో ఏర్పడిన రాజకీయాలు, కలతలు అన్నీ లోకానికి తెలిసినవే గనుక వాటి విషయం వేరే ప్రస్తావించనక్కర లేదు.

ఇప్పటికే రైతుల భూములు రాజకీయాలకు ఎక్కి నానా అగచాట్లకు లోనవుతున్నవి ఇప్పుడు ఈ సహకార వ్యవసాయం పేరుతో రైతు వ్యవసాయానికి రాజకీయ తంత్రాల పాలు చేసి దేశాన్ని, రైతును దాక్షిణ్యం లేకుండా ఎందుకు శిక్షించాలనుకుంటున్నారో అర్థం కాకుండా వున్నది.

ఈ సహకార పద్ధతివల్ల రైతు కూలీగా మారిపోయే మాట వాస్తవం; సహకార సంఘం యజమాని అవుతుంది. ఆ సంఘానికి వ్యవసాయం సంగతి ఏమీ తెలియని ఏ ఉద్యోగో అధిపతి అవుతాడు. ఇంతకు మించి ఇందువల్ల లాభం కల్గదు. చివరకు మిగిలేది రైతుకు ఆత్మచ్యుతే!

## పశ్చిమ సరిహద్దు విషయమై ఒప్పందం: పేక్ ఆశాభావం

### లాహోర్ చర్చలు సాఫీగా సాగుతున్న సూచన. వివరాల పరిశీలనకు ఉపసంఘాల ఏర్పాటు

లాహోర్, జనవరి 5: నిన్న సాయంకాలం ఇక్కడ దర్బార్ హాలులో పశ్చిమ పాకిస్తాన్-భారత్ సరిహద్దు వివాదాలపై ఉభయ దేశాల ప్రతినిధివర్గాలమధ్య చర్చలను పాక్ ప్రతినిధివర్గం నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ కె. ఎమ్ షేక్ ప్రారంభిస్తూ తూర్పు సరిహద్దు విషయాలలో వలె పశ్చిమ సరిహద్దుపైకూడా సమాధానం పొందగలదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

నిన్న సుహృద్భావ వాతావరణంలో మూడుగంటల సేపు చర్చలు కొనసాగినవి.

(చర్చలు ప్రారంభమైనట్లు ఐదవ తేదీన పంపిన కేబుల్ "ఆంధ్రపత్రిక" ప్రకటించింది. మిగిలినవి తరువాత.)

ఐదునెలలుపాటు కొనసాగే ఈచర్చలను లెఫ్టినెంట్ జనరల్ షేక్ ప్రారంభిస్తూ భారత పాకిస్తాన్‌లమధ్య ప్రస్తుతం సమస్యాత్మకమైన, ఖ్యాతి చిలపిల్లిపంగువల్ల ఒప్పందం సాధించడంలో కష్టమేమీ వుండకూడదని, ఒప్పందం జరిగితే ఉభయ దేశాలమధ్య మైత్రి దృఢతరం కాగలదని విశదపరిచినట్లు తెలుస్తున్నది.

భారతప్రతినిధివర్గం నాయకుడు, ఉక్కు, గనులు, ఇంధనాల శాఖామంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ జనరల్ షేక్ అభిప్రాయాలపై వ్యక్తి పరిచారు.

భారత పాక్ ప్రతినిధులు లాహోర్‌లో రెండురోజులు సమావేశమౌతారు. తర్వాత జనవరి ఎనిమిదవ తేదీ నుంచి ఢిల్లీలో చర్చలు కొనసాగిస్తారు.

గత అక్టోబర్ లో తూర్పు సరిహద్దు ఒప్పందం రాకేరాబట్టిన భారత్-పాక్ ప్రతినిధివర్గాలకు కూడా స్వరణ్ సింగ్, షేక్‌లు నాయకత్వం వహించిన విషయం పాఠకులకు తెలిసినదే.

నిన్నటివరకూ పశ్చిమానికి శ్రీ షేక్ అధ్యక్షతవహించారు. భారత ప్రతినిధివర్గంలో కొమనెల్త్ సంబంధాలశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. జె. దేశాయ్, పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్ శ్రీ గాజేశ్వర్ దయాల్ కూడా కలరు.

3 గంటల చర్చ నిమ్మట ప్రభుత్వాలు 2 సంఘాలుగా చీలిపోయాయి.

పాకిస్తాన్ లో వివిధప్రాంతాన్ని ఆనకొనివున్న కశ్మీరులోని చెల్ పంచ్ జిల్లాలు గురించి ఒక సంఘము, పశ్చిమ పాకిస్తాన్-తూర్పు పంజాబ్ సరిహద్దులోని కొన్నిచోట్ల వివాదగ్రస్థ ప్రాంతాలు గురించి రెండవ సంఘము చర్చిస్తాయి.

సరిహద్దు రక్షణలు అనుసరించవుసు రక్షణ నియమాలను నిర్ణయించడానికి రెండు పక్షాలనుంచి ముగ్గురేసి సభ్యులతో ఒక ఉప సంఘాన్ని నియమించారు.

భారత ప్రతినిధివర్గం గౌరవార్థం లెఫ్టినెంట్ జనరల్ షేక్ నేటి రాత్రి విందుచేశారు.

## కొన్ని ఆర్థిక అంశాలపై రాజీ

### త్వరలో మంత్రుల చర్చ

న్యూఢిల్లీ, జనవరి 4: భారత్ పాకిస్తాన్‌ల మధ్య అపరిష్కృతంగావున్న ఆర్థిక సమస్యలపై ఉభయ ప్రభుత్వాల అధికారుల మధ్య చర్చలు ముగిసివెంటనే మొత్తం పరిస్థితిని ఆర్థికశాఖ మంత్రులు యిరువురూ పరిశీలించవలసివున్నదని, ఇందుకు తేదీ, స్థలాలు త్వరలో నిర్ణయిస్తారని నేడు విడుదలైన అధికార ప్రకటన వెల్లడించింది.

భారత ప్రతినిధులకు ముందు జాబితా రక్షణ జాబితాగిని పంచుకొనడం పై సంప్రతాలతో టెన్షన్లియం చెయ్యాలనుకొంటున్నారు. ఉభయ దేశాల అధికారులు జాబితాలు పరస్పరం మార్చుకొనే జరిగిన చర్చలలో, ఇందులకు సంబంధించిన అనేక అంశాలను పరిశీలించి తాత్కాలిక నిర్ణయాలకు వచ్చారు.

## అమ్మకం పన్ను చట్టం సవరణ బిల్లు

### పర్తకుల ఆందోళన

తాడేపల్లిగూడెం, జనవరి 4:— రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అమ్మకం పన్ను చట్టం సవరణబిల్లు పట్ల వర్తకులు అనేక కష్టనష్టాలకు గురికావలసి వస్తుందని, అందువల్ల దీనిని ఉపసంహరించుకోవాలని, ఇటీవల శ్రీ రాచపూడి వెంకటసుబ్బారావు అధ్యక్షతన ఇక్కడ జరుగబోయే రాష్ట్ర స్థాయి వర్తక సంఘాల సమాఖ్య కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

అఖిలభారత వాణిజ్య సంఘం కార్యదర్శి శ్రీ డి. నాగభూషణం పత్యేకలక్ష్యగతం చేస్తూగా సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రాచపూడి వెంకట సుబ్బారావు గుంటూరు పురపాలక సంఘాధ్యక్షుడుగా ఎన్నికైనందుకు శ్రీ దాసరి నారాయణరావు (సమాఖ్య కార్యదర్శి) వారికి అభినందన పత్రం సమర్పించారు. ప్రముఖులు గ్రంథి కన్నయ్యపంతులు, ఎస్. లక్ష్మీనారాయణ, ఎస్. సుందరయ్య ఎం. బాపిరాజు మొదలైనవారు పాల్గొన్నారు.

## చివరి ఘడియలలో కూడా బండారనాయకే ఛలోక్తులు

కొలంబో, జనవరి 4; బండారనాయకే హత్యకేసు విచారణ సందర్భంలో క్షతగాత్రుడైన ప్రధానికి (బండారనాయకేకు) ఆపరేషన్ చేసిన డాక్టర్ పి. ఆర్. ఆంథోనిస్ నేడు సాక్ష్యమిస్తూ తనపై దురాగతం జరగడానికి గల కారణాలు తెలియక బండారనాయకే పడిన వ్యథను. మృత్యువాసన్నమైన సమయంలో కూడా ఆయన చిరునవ్వు చిందింపజేస్తు వివరిన ఛలోక్తులను వివరించారు. ప్రజలకు సందేశమివ్వడానికై ఆయన పడిన తహతహను కూడా వర్ణించారు.

కొన ఊపిరితో ఉన్న బండారనాయకే గాయాలు పరీక్షించి ఆపరేషన్ చేసి వున్నందువల్ల ఆయన మరణానంతరం శవపరీక్ష అవసరంలేదనే తాను అభిప్రాయపడుతున్నానని కూడా డాక్టర్ ఆంథోనిస్ నొక్కి చెప్పారు.

కొలంబో జనరల్ హాస్పిటల్ సీనియర్ సర్జన్ డాక్టర్ పి. ఆర్. ఆంథోనిస్ తన సాక్ష్యంలో బండారనాయకే కుటుంబసభ్యుల సమక్షంలో వున్నప్పుడు విగ్రహంబలపేట తాను ఆపరేషన్ జరిపినట్లు వివరించారు.

ఆయన ఇలా చెప్పుకొచ్చారు:

సెప్టెంబర్ 26 వ తేదీన, క్షతగాత్రుడైన బండారనాయకే పొట్టలో ఆపరేషన్ నిమిత్తం తీసుకొచ్చారు. ఆయనకు తిరిగిలేచుటంతటి గాయాలతో ఇంకొక రైతే ఆపరేషన్ థియేటర్‌కి రాలేదు. ఆలోపలే ప్రాణం పోతుంది.

"ఆగోజు పుదుకుంట అనుమతి అవలు ఆయన కొరకులో గాయాలతో వుండడం చూచాను. నన్ను చూచి మందహాసం చేశారు. డాక్టరుగారూ పరిస్థితివిమీ బాగులేదు. కొన్ని గుండెబ్బలు తగిలినవి అని అన్నారు. "భయపడకండి. మీపరిస్థితి విషమమని తోచదు" అని నేను సమాధానమిచ్చాను.

"ఆయన పొడి నిమిషానికి 100 పార్లు కొట్టుకుంటున్నది. అది చాలా ఎక్కువ. ఆపరేషన్ థియేటర్‌కు పనిచేస్తానని బండారనాయకే అన్నారు. వద్దు స్పెషలిస్టు తేస్తాను అన్నాను. వద్దు కాలవర్సీలో ఆపరేషన్ థియేటర్‌కు తీసుకొనివెళ్లాను.

"ఆపరేషన్‌కు ఏర్పాటుచేస్తూ ఏమి జరిగిందేమిటో అని ప్రశ్నించాను. శస్త్రచికిత్సకు తగిలిన గుండెబ్బలు ఆయన పొట్టలోనుంచి అయిదు ఇంచీలు పొడుచుకుపోయినట్లు తెలియజేశారు. ఇలాగ ఎవరికీ తెలియలేదు. ఆయన ఇంకేమీ చెప్పలేదు. తూలిపోతే కొద్దిగా కాళ్ళలో ముగిసి వుండి అని కొరాను ఏమండోయి! నువ్వు ధైర్యంగా కోరియోపు శ్యాసాలకు పాడిపెట్టింది చేసారు కదా! అని అడిగాను. ఆయన జవాబిచ్చారు.

తర్వాత విపులు ఎన్నరీతియాలో గా ఆయన నన్ను "డాక్టరుగారూ నన్ను ఆ బౌద్ధభిక్షువు నుంచి కాపాడండి. మీరిప్పుడు నన్ను నేను కనుంచి కాపాడండి! అని చిరునవ్వుతన్నారు.

"మీరిప్పుడు నా కేమి చూస్తున్నారు. నాకు కొల్పు బుజరిపిన వ్యక్తి కేమి మంకూడా చూడండి అని ఆయన పడిపడి కోరారు. ఆ బౌద్ధ భిక్షువు ఉరి అని అనేక. నాకు ఎంగుకు కొల్పులు జరిపారో అర్థం కాకుండా ఉంది.

ఉదయం 11 15 నుంచి సాయంకాలం 4 15 వరకు ఆపరేషన్ చేశాను. తర్వాత ఆయన పరిస్థితి ఒకవిధం మెరుగైంది.

"బండారనాయకేకు కాలుగు గుళ్ళ దెబ్బలు తగిలినవి. రెండుగుళ్ళు పక్కనుండి ఎడమకు దూసుకొనిపోయినవి. బౌద్ధభిక్షువు తిరిగుతున్నలలోనుంచి అయిదు ఇంచీలు పొడుచుకుపోయినట్లు నన్ను తప్ప ఇతరులు తెలియలేదు. ప్రజలకు తాను సందేశమివ్వాలన్నారు. తప్పనిసరిగా నేను సందేశమివ్వాలన్నారు. ఆయన సందేశం చెబుతూవుంటే కొద్దిగా కాళ్ళలో ముగిసి వుండి అని కొరాను ఏమండోయి! నువ్వు ధైర్యరాక్షకియోపు శ్యాసాలకు పాడిపెట్టింది చేసారు కదా! అని అడిగాను. ఆయన జవాబిచ్చారు.

తర్వాత విపులు ఎన్నరీతియాలో గా ఆయన నన్ను "డాక్టరుగారూ నన్ను ఆ బౌద్ధభిక్షువు నుంచి కాపాడండి. మీరిప్పుడు నన్ను నేను కనుంచి కాపాడండి! అని చిరునవ్వుతన్నారు.

"మీరిప్పుడు నా కేమి చూస్తున్నారు. నాకు కొల్పు బుజరిపిన వ్యక్తి కేమి మంకూడా చూడండి అని ఆయన పడిపడి కోరారు. ఆ బౌద్ధ భిక్షువు ఉరి అని అనేక. నాకు ఎంగుకు కొల్పులు జరిపారో అర్థం కాకుండా ఉంది.

ఉదయం 11 15 నుంచి సాయంకాలం 4 15 వరకు ఆపరేషన్ చేశాను. తర్వాత ఆయన పరిస్థితి ఒకవిధం మెరుగైంది.

"బండారనాయకేకు కాలుగు గుళ్ళ దెబ్బలు తగిలినవి. రెండుగుళ్ళు పక్కనుండి ఎడమకు దూసుకొనిపోయినవి.

## ముఖ్యమంత్రి పదవి: పోటీ జరగడం కాంగ్రెసుకు అనర్థం

### రెవెన్యూమంత్రి రంగారెడ్డి సలహా

హైదరాబాదు, జనవరి 4: శ్రీ నీలం సంజీవరెడ్డిగారి స్థానానికి శాసనసభా కాంగ్రెసుపక్ష నాయకుని ఎన్నిక ఏకగ్రీవముగా జరగటం తమ అభిమతమనీ, నాయకత్వం కొరకు తాము ప్రాకులాడటం లేదనీ, ఇప్పటికంటే కొదవపడిన రెవిన్యూమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఇవాళ పత్రికా ప్రతినిధులతో అన్నారు. శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకత్వమునకు పోటీపడుతున్న పేర్లలో శ్రీరంగారెడ్డిగారి పేరుకూడా ఒకటిగా వుంది.

నాయకత్వమునకు పోటీ జరగటం రాష్ట్రంలో కాంగ్రెసుకు అపకారమౌతుందని శ్రీ రంగారెడ్డి తెలియజేశారు. అయితే తెలంగాణావారి పేరిటనైనా ఎన్నుకుంటే బాగుంటుందని అభిప్రాయం ప్రకటించారనీ అయినా ఈ విషయం పోటీద్వారా తేలాలని తమ ఉద్దేశ్యం కాదనికూడా శ్రీ రంగారెడ్డి విశదంచేశారు.

తెలుపడిన పత్రికా వార్తలను వారి దృష్టికి తేలేగా శ్రీ రంగారెడ్డి ఈ ప్రకటన చేశారు.

"ఎకగ్రీవతి పాధించే నిమిత్తము సంప్రదింపులు విఫలమగుటమే ప్రశ్న లేదు. కారణం. నాకు తెలిసినంతవరకు అనలు నుంచి మంత్రి, శ్రీరాజాకు మధ్య సంప్రదింపులే జరగలేదు" అని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానముగా నాయకత్వమునకు తమ అభ్యర్థిత్వం విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడనే లేదని, కాంగ్రెస్ పార్టీ కూడా ప్రారంభించలేదని శ్రీ రంగారెడ్డి తెలియజేశారు. అయితే తెలంగాణావారి పేరిటనైనా ఎన్నుకుంటే బాగుంటుందని అభిప్రాయం ప్రకటించారనీ అయినా ఈ విషయం పోటీద్వారా తేలాలని తమ ఉద్దేశ్యం కాదనికూడా శ్రీ రంగారెడ్డి విశదంచేశారు.

## అ వి...ఇ వి...

దొంగతిరాలైనంటి, అందులో ఒక పయ్యి మధ్య రైల్వేలోనే పంచి పెంచారుట. వీరు మూలంగా బల్బుల మీదుగా దైవదర్శనానికి సూయ మైనవి, మొత్తం సమం లక్షా డెబ్బై వేల రూపాయలు.

ఇక ఎప్రిల్ నుండి జూలైదాకా రైళ్ళలో టికెట్లు కొనకుండా 26 లక్షల మంది ప్రయాణం చేశారుగా. కోరు అలా పటుపడినవారు దొరకని జాబితాందిలో ఈశ్వరుని కెఱుక! ఇక యిలా జరిమానాలు, ఫైన్లు వసూలుచేయడం ద్వారా రైల్వే ఆదాయాలు? లక్షలు రూపాయలు వసూలు చేశారట.

దేశంలో ఉన్న పరిస్థితే అక్కడా వుందనుకోవాలా?—అదా జెనరల్ అన్నట్లు, ఎక్కడ అధ్యాత్మికతను గలిగివుంటే భౌతికవాదం లేమవుతుందన్నమాట కుదిరేదా? ఎవరికివారే! — అంతా అనుమానమే!

* * *

ఇంట్లో విస్తరంగానూ మనదేశం కొత్తదారులు త్రొక్కుతున్నట్లే వుంది.

ఆరామనాబాదు ప్రాంతంలోని కొన్ని గ్రామాలలో బావుల్లో నీరు తోడేకొద్దీ బాబాబాధగా ఉంది. అందువల్ల ఆ వూళ్ళలో కొపురం చెప్పున్న గృహిణులు తిండ్రులందరూ తమతమ అల్లుళ్ళకు పంపాలని నోటీసులు జారీచేశారుట. ఏమనీ-తు గడువులోగా మీ మీ గ్రామాలలో నీటి పంపులు పెట్టిందనీ నీటిని పంపులు పెట్టిందనీ ప్రతిమాట మీ యిళ్ళలో నున్న మా బిడ్డలను మేము పిల్చుకొని వెళ్ళిపోతున్నాము—అని.

ఇందాకా కొకేమా 'జామాతా దశమో గ్రహః' అనుకున్నది మనదేశం. ఎంతైనా ఆడపిల్లపతిం వారంటే కొద్ది అగౌరవగా ఉండేదిగా ఆదారం. ఎన్ని బాధలుపడినా, ఏమైనా మనవితో దేవి కుగుణ ప్రదుకు. పుట్టింట్లో పదిశాళ్ళుండడం పరువు చెటు.

అలాంటిచోట మామగారిలు కింతధీనా వచ్చిందంటే దేశం మారిందా మరీ మారిందా?

అల్లుడంటే పాడుకోలేదేమామగారిలు తిడాళా మా పేపరికి, పాపం వారంతా అధికారులవద్దకు వెళ్ళి బాబ్బాబు మా కొపురాలు నీకు అలేటేంగుకి పా పంపులు పెట్టిందమని ప్రాధేయపడుతున్నారుట.

మా పేమిటి మా న్నారు!

* * *

అసలు మనదేశంలో నేడెగుర్కొనవలసిన సమస్య ఇదేనని కొందరి శ్రీ మహానీయులు తమ సమస్య నిలా ప్రకటించారు.

"భారతి దేశంలో అయిదారుగురి చేతుల్లో అధికారమంతా చిక్కుకున్నది. ఈ భూమండలము ప్రతి ఘటించడమే కాదు ప్రజ లేదు గ్కువలసిన నిజమైన సమస్య" అన్నారు వారు.

అధికారమన్నాక ఎప్పుడు మారితం అంతకంటే ఎక్కువ మంది చేతుల్లో వుంటుంది, ఉండాలే అదిన్నా కుంటుంది? అయినా ధనం మలుపు ఎవరి చేతిలో చేరితే అధికారం అది వారి స్వకుంఠమే! ఎవరికైనా ప్రతి వారు స్వేచ్ఛగా అవలంబించే హక్కు ఉండాలి. స్వేచ్ఛా వాణిజ్యం కావాలి—వ్యక్తి స్వేచ్ఛ ముఖ్యం-అవి ఇవి ఇలా అంటారు గదా తిమరు? ఇది మాత్రం ఎందుకు తిగదా.?

అధికారం కొందరి హస్తగతమైతే ఉన్న చిక్కు లేదో ఇన్ని మంత కొందరి హస్తగతమైనా ఉండవచ్చునా? అయినా అంతపెద్ద ఎంగతులు మనకేం తెలుస్తాయి కాని ఒక్కటిమటుకు అనుమానం. వీరు మాత్రం కోరుతున్న దేమిటి? ఆంతర్యంలో మాట! ఆ అయిదారుగురూ ఇప్పుడున్నవారు కాక, తమలో పెద్దతిలలు కాలుగింటివేలి! రాజాలనేగా ఇంత అవస్థపడు!

ఇక మూర్ఖరాజాను ముంచి కొడుంతుకు చేస్తున్న దేమిటో? ఒకరిది అరాధనా, తిమరిది పరూరాధనా అనుకోవాలేమిటి?

అయినా కొందరు; మన మూపాలు మనుషుల సమస్య అనుకొనేదాకా ఇవి—మనకేం తెలుసు. జనం తిండికి బట్టకూ ఉండాలనేది మనంటి సామాన్యుల సమస్య. పెద్దల మా అధికారం ఎవరిదైతే సమస్య.

ఇంతకూ ఎవరి సమస్య వారిది. వారి సమస్యను జనం సమస్య అనకుండుకొ అని తిప్పితే ఇన్ని సమస్యలొస్తాయి!

* * *

మన సమస్యన్ని తీరాలంటే శాస్త్రజ్ఞులపై చూడక తప్పదన్నారు. ప్రధాని నెహ్రూ వైజ్ఞానిక మహోత్సవాలలో

నిజమే. నేటికున్న శాస్త్రీయ విజ్ఞానాన్ని మానవుడు పొరాగ్యాలకు పాలం వినియోగించి పట్టాయి తే, మారణహోమానికా? మానవజాతి విజ్ఞానాన్ని మీదుకట్టిపెట్టాయి తే ఎందుకు పాగుపడం?

కాని పాలనుకొళ్ళమీద దాడు తీసున్న విజ్ఞాన ప్రగతి అలా జరగకుండా చేస్తు పోతు పంచాయతీలో కేవు తిప్పుతున్నారు కాబట్టి కేవలవాదులు ఇంతకూ అధికారం వారిది. కాబట్టే అణువును ప్రద్దుకాబోతే అనంతశక్తి స్వేచ్ఛ నీ అణుబాంబుల్లో ప్రవేశిస్తున్నది.

కాబట్టే మన సమస్యలు తీరాలంటే శాస్త్రజ్ఞులపై చూడక, వారికేమా రాజకీయ శక్తి ఆ పక్షి చూడవలసి వస్తున్నది. అదంతా శాస్త్రజ్ఞులకేమంది పాపం! ప్రభుత్వాలు, ప్రభువులూ కొత్త మంచి మనసు చేసుకోవాలిగాని.

—విశ్వం

## లేఖలు

### 6 వ నెంబరు తీరువ ఇబ్బందులు

ఆర్యా, ఈ సంవత్సరం రైతాంగం, తమఘోషలకు పరిశీలనలో కాలంలేక రాబట్టంచేతనీటియద్దడిలేక పేపాలుచేసుకున్నారు. అయినప్పటికి పి. డబ్ల్యు. డి. వారు రైతులమీద, గండికొట్టి పాగుచేసుకున్నారని అగ్రహించి నోటీసులు పగ్గరాలకూడా లేకుండా 6 వ నెంబరు ప్రాయు చుమ్మంగుపల్ల రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. రైతాంగం ఆదనే శిస్తులు, భూమిపన్ను పగ్గరాలతో బాధలు పడుచూశాంటే యిట్టి తిరుగుబాటులో, మా లిగేనక్క మీద తాటికాయ పడ్డట్టు రైతులకు 6 వ నెంబరు ప్రాయు టిపాలా అన్యాయము.

అసలు యీ విషయములో లోగడ అనగా 1956 ఆ ప్రాంతాల జరూరాదిపేరులో రెవిలి తాలూకాలో జరిగిన జరూరాబంధికి శ్రీ జిల్లా కలెక్టరుగారు రాగా వారికి యీ 6 నెంబరు విషయమునుగురించి రైతుసంఘముతరపున మెమోరాండమియిచ్చి చెప్పగా అంగీకరించి, పి. డబ్ల్యు. డి. అధికారులున్ను రెవిన్యూవారున్ను కలసి రైతులకు నోటీసులయిచ్చి జాయింటు యిన్‌స్పెక్షన్ చేయులాగున జరూరాబంధి ఆఫీసర్లకు చెప్పియున్నారు. కానివారు ఆరోపముగా చేయక 6 వ నెంబరు గండి పూడులు ప్రాసి రైతులను బాధాయిబ్బందులు పెట్టుచున్నారు. ఉదాహరణకు—రెపల్లి తాలూకాలో నల్లూరు, అరవపల్లి, నల్లూరుపాలెం, కైరా గ్రామాల భూములు అరవపల్లి చానల్, ఇసుకపల్లి చానల్ క్రింద సాగుండి అవుతున్నవి. ఆ చానల్ క్రింద మరూరు 5, 6 రూములక్రింద కొన్నిచోటల యాకరాలకు 6 వ నెంబరు ప్రాయు చుమ్మంగుపల్ల రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. రైతాంగం ఆదనే శిస్తులు, భూమిపన్ను పగ్గరాలతో బాధలు పడుచూశాంటే యిట్టి తిరుగుబాటులో, మా లిగేనక్క మీద తాటికాయ పడ్డట్టు రైతులకు 6 వ నెంబరు ప్రాయు టిపాలా అన్యాయము.

అసలు యీ విషయములో లోగడ అనగా 1956 ఆ ప్రాంతాల జరూరాదిపేరులో రెవిలి తాలూకాలో జరిగిన జరూరాబంధికి శ్రీ జిల్లా కలెక్టరుగారు రాగా వారికి యీ 6 నెంబరు విషయమునుగురించి రైతుసంఘముతరపున మెమోరాండమియిచ్చి చెప్పగా అంగీకరించి, పి. డబ్ల్యు. డి. అధికారులున్ను రెవిన్యూవారున్ను కలసి రైతులకు నోటీసులయిచ్చి జాయింటు యిన్‌స్పెక్షన్ చేయులాగున జరూరాబంధి ఆఫీసర్లకు చెప్పియున్నారు. కానివారు ఆరోపముగా చేయక 6 వ నెంబరు గండి పూడులు ప్రాసి రైతులను బాధాయిబ్బందులు పెట్టుచున్నారు. ఉదాహరణకు—రెపల్లి తాలూకాలో నల్లూరు, అరవపల్లి, నల్లూరుపాలెం, కైరా గ్రామాల భూములు అరవపల్లి చానల్, ఇసుకపల్లి చానల్ క్రింద సాగుండి అవుతున్నవి. ఆ చానల్ క్రింద మరూరు 5, 6 రూములక్రింద కొన్నిచోటల యాకరాలకు 6 వ నెంబరు ప్రాయు చుమ్మంగుపల్ల రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. రైతాంగం ఆదనే శిస్తులు, భూమిపన్ను పగ్గరాలతో బాధలు పడుచూశాంటే యిట్టి తిరుగుబాటులో, మా లిగేనక్క మీద తాటికాయ పడ్డట్టు రైతులకు 6 వ నెంబరు ప్రాయు టిపాలా అన్యాయము.

అసలు యీ విషయములో లోగడ అనగా 1956 ఆ ప్రాంతాల జరూరాదిపేరులో రెవిలి తాలూకాలో జరిగిన జరూరాబంధికి శ్రీ జిల్లా కలెక్టరుగారు రాగా వారికి యీ 6 నెంబరు విషయమునుగురించి రైతుసంఘముతరపున మెమోరాండమియిచ్చి చెప్పగా అంగీకరించి, పి. డబ్ల్యు. డి. అధికారులున్ను రెవిన్యూవారున్ను కలసి రైతులకు నోటీసులయిచ్చి జాయింటు యిన్‌స్పెక్షన్ చేయులాగున జరూరాబంధి ఆఫీసర్లకు చెప్పియున్నారు. కానివారు ఆరోపముగా చ

# వెనుకబడిన వర్గాలకు ఉచితంగా భూములు

## నిరుడు 62 లక్షల ఎకరాల కేటాయింపు: బొంబాయి రాష్ట్రానికి అగ్రతాంబూలం

న్యూఢిల్లీ, జనవరి 4: షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, యితర వెనకబడ్డ తరగతుల కు చెందిన భూములు లేని రైతులకు 1958-59 లో సుమారు 62 లక్షల ఎకరాల భూమి కేటాయించబడింది. భూదానోద్యమంద్వారానూ, రాష్ట్రాల లోని బంజరుభూముల సేకరణద్వారాను లభించిన పై మొత్తం వారికి కేటాయించారు.

మణిపూరు, త్రిపురా యూనియను ప్రాంతాలూ, ఆంధ్రప్రదేశ్, బొంబాయి, బీహారు, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, పశ్చిమబెంగాలు రాష్ట్రాలు ఇంతవరకూ ఈ విషయానికి సంబంధించిన సమాచారం అందజేశాయి. బొంబాయిరాష్ట్రం అట్టివారికి 89 లక్షల ఎకరాల భూమిని కేటాయించి మిగతా అన్ని రాష్ట్రాలకంటె అగ్రస్థానం అలంకరించింది.

పై తరగతులవారికి వ్యవసాయాభివృద్ధికి మామూలు కొత్తపనులద్వారా ధనసహాయం చేయడమేగాక వెనుకబడ్డ తరగతులవారికి ప్రత్యేకంచబడిన నిధి నుంచికూడా ధనసహాయం చేయబడింది. ఈ పద్దుకింద 1958-59 లో 78 లక్షల రూపాయల వ్యయమయింది. ఆ మొత్తాన్ని కేంద్ర రాష్ట్రాలు సమానంగా భరించాయి. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పథకాలకు రు. 40 లక్షలు కేటాయించడం జరిగింది.

ద్వితీయ ప్రణాళిక క్రింద వెనుకబడ్డ తరగతులవారి సంక్షేమానికి రు. 91 కోట్లలోను 47 కోట్ల రూపాయలు షెడ్యూల్డు తెగలకూ, షెడ్యూల్డు ప్రాంతాలకూ కేటాయించారు. షెడ్యూల్డు తెగలవారికి 27.7 కోట్లు. మాజీ నేరస్తు జాతులవారికి 4 కోట్లు, ఇతర వెనుకబడ్డ తరగతులవారికి 9.7 కోట్లు, 2.9 కోట్లు పరిపాలనా నిర్వహణకూ కేటాయించబడ్డాయి.

## నెహ్రూ-కృశ్చేవ్ సమావేశం

### మాస్కోలోని భారత రాయబారివర్గాల భావన

మాస్కో, జనవరి 4: రష్యాప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్, వచ్చే నెలలో న్యూఢిల్లీలో భారతప్రధాని శ్రీ నెహ్రూతో కలుసుకొనగలరనే వార్తలు నెడెర్పుట ధృవపడలేదు. అయితే ఇండోనేషియాకు వెడుతూ శ్రీ కృశ్చేవ్ న్యూఢిల్లీలో ఆగి ప్రధాని శ్రీ నెహ్రూతో కలుసుకోవడం సహజమని ఇక్కడి భారతరాయబారి కార్యాలయం అధికారులు భావిస్తున్నారు.

ఇందుకు సంబంధించిన అవకాశాలను గురించి ఈ నెలలోనే భారతప్రధాని మాస్కో వెడుతున్న రష్యా అధ్యక్షుడి మార్షల్ బొరోషిలోవ్, బహుశా తెలుసుకోవచ్చునని కూడా చెప్పబడుతున్నది.

## అమెరికా ఉక్కు పరిశ్రమలో తగాదా

### యజమానులకు, కార్మికులకు ఒప్పందం

వాషింగ్టన్, జనవరి 4: అమెరికా ఉక్కు పరిశ్రమ యజమానులకు, కార్మికులకు ఏర్పడిన తగాయిదా నేడు పరిష్కారమైనదని కార్మికశాఖమంత్రి శ్రీ జేమ్స్ మిఛెల్ పత్రికా విలేకరులతో గోష్ఠిలో ప్రకటించారు.

ఈ తగాదా పరిష్కరించే ప్రయత్నంలో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను యజమానుల ప్రతినిధులు, కార్మిక సంఘం ప్రతినిధులు అంగీకరించారని ఆయన అన్నారు.

ఈ వివాదం ఫలితంగా ఎనిమిదినెలల క్రింద కార్మికులు సమ్మె ప్రారంభించారు. 116 కోర్టులపాటు ఉక్కు పరిశ్రమ నిలిచిపోయినది. తరువాత ప్రభుత్వం జోక్యం చేసుకొని న్యాయస్థానానికి దరఖాస్తు పెట్టకొనడం, పనివారు తిరిగి పనిలో చేరాలని ఉత్తర్వు చేయడం జరిగినది.

అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఆదేశాను సారం ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ ఉభయపక్షాలవారితో రాయబారాలు సాగించారు. తత్ఫలితంగానే ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైన విధంగా ఈ తగాయిదా పరిష్కారమైనది.

"శ్రీ నిక్సన్ సహాయం లేకపోతే ఈ పరిష్కారం సాధ్యమై ఉండేదికాదు" దని శ్రీ మిఛెల్ అన్నారు.

ఉభయపక్షాలవారు అధికారికంగా ఆమోదం తెలిపిన తరువాత ఈ ఒప్పందం పరతులు ప్రకటించడం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు.

### విశాఖజిల్లా పి. ఎస్. పి. కార్యదర్శి కాంగ్రెసులో చేరిక

విశాఖపట్టణం, డిసెంబరు 31: విశాఖపట్టణం మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. ఎ. నాయుడు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని జిల్లా ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కె. ఎస్. శాస్త్రి కాంగ్రెసులో చేరారు. ఈ ప్రాంతాలలోని ప్రముఖ కార్మికోద్యమ నాయకులలో శ్రీ శాస్త్రి ఒకరు.

## ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, జనవరి 4: శ్రీ టి. సుబ్బయ్యరాజున హోంశాఖ పార్టుమెంటు నుండి పబ్లిక్ వర్క్సు (నాగార్జున సాగర్) డిపార్టుమెంటుకు అసిస్టెంటు కార్యదర్శిగా బదిలీ చేశారు.

శ్రీ ఎస్. యం. ఖాసింను రెవిన్యూ డిపార్టుమెంటునుండి హోం డిపార్టుమెంటులో శ్రీ సుబ్బయ్యరాజుస్థానే అసిస్టెంటు కార్యదర్శిగా నియమించారు. శ్రీ సుందరశేషసు సాధారణ పరిపాలనాశాఖకు బదిలీ చేశారు.

శ్రీ వి. వెంకటరత్నసు పనను విశాఖపట్నం జిల్లాలో అదనపు జిల్లా మాజిస్ట్రేటుగా నియమించారు.

కర్నూలు జిల్లాలో ప్రథమ శ్రేణి మాజిస్ట్రేటు శ్రీ వి. కే. దార్‌ను అదనపు జిల్లా మాజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ పి. జగన్నోహనరావును కర్నూలు జిల్లాలో తృతీయ శ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ జి. నరసింహమును పశ్చిమ గోదావరిజిల్లాలో ద్వితీయశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

### కస్తూరిబా స్మారక నిధిపాలక వర్గ సమావేశం

రాజమండ్రి, జనవరి 4: అఖిల భారత కస్తూరి బాస్మారక నిధిపాలక వర్గ వార్షిక సమావేశం ఇక్కడకు 18 మైళ్ళ దూరంలోగల వీతనగరం ఆశ్రమంలో జరిగింది. శ్రీమతులు ప్రేమలీలా ఠాకర్సీ (అధ్యక్షురాలు) వి. రాజ్యలక్ష్మి (కార్యదర్శిని) మణిబెన్ పటేల్, సరళా దేవి సారాబాయి. శ్యామలాల్జీ, శ్రీయుతులు ఎం. కె. వాసి గజానన్‌నాయర్, బన్వారీలాల్ చౌదరి శ్రీ కన్వాలాల్ భూని అస్సాం, బెంగాల్, ఒరిస్సా, రాజస్థాన్, హిమాచల ప్రదేశ్ గుజరాత్ మహారాష్ట్ర మైసూరు కేరళ, తమిళనాడు రాష్ట్రాల పంచాయతులు వీతనగరం వెళ్ళారు. శ్రీమతి దిగువర్తి బుచ్చి కృష్ణమ్మ (ఆంధ్రప్రాంతి పంచాలక్) శ్రీ దామర్ల వెంకటరావు, వారికి గోదావరి స్టేషనుపై ప్యాగతి మిచ్చారు. (స్వ. వి.)

## గాదంకి వీధులలో విద్యుద్దీపాలు

### శ్రీ వి. రాజారెడ్డిచే ప్రారంభోత్సవం

తిరుపతి, జనవరి 4: గాదంకి గ్రామ వీధులలో ఏర్పాటైన విద్యుద్దీపాలకు ఇటీవల పులివర్తి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి. రాజారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు కొలరాడుపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీ నిర్మయ్యనాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. దొరైస్వామినాయుడు మాట్లాడుతూ, పంచాయతీ సమితి అధ్యక్షులు తాను పలువిధ రాజకీయపక్షాలకు చెందినప్పటికీ ప్రజల సంక్షేమం కోసం సహకరించి పని చేయగలమని చెప్పారు. శ్రీ మునుస్వామి వందన సమర్పణం చేశారు.

అయితే పల్లి, ఫీనువరం, శేషాపురం, గాదంకి మొదలైన పంచాయతీల అధ్యక్షులు శ్రీ రాజారెడ్డిని కలుసుకొని తమ తమ గ్రామాలలో మంచినీటి బావులు, రహదారులు నిర్మించవలసిన ఆవశ్యకతను వివరించారు. వ్యవసాయ అభివృద్ధికు కావలసిన ఎరువులు, ఇనుము, ఉక్కు పనిముట్లు తదితర వస్తువులు పంచాయతీ సంఘాల ద్వారా లభింపచేయవలసినదని కూడా వీరు కోరారు.

ప్రభుత్వ సహాయాన్ని ఎక్కువగా పొంది, వివిధ గ్రామాల అవసరాలను తీర్చడానికి ప్రయత్నించగలమని శ్రీ రాజారెడ్డి వాగ్దానం చేశారు. (స్వ. వి.)

## పాలసరఫరా కేంద్రానికి వసతి

### గుడ్లపల్లేరులో నిపుణుల పరిశీలన

గుడ్లపల్లేరు, జనవరి 4: విజయవాడలో నెలకొల్పనున్న పాలపొడి ఫ్యాక్టరీకి కావలసిన పాలు పంపడానికి ఇక్కడ పాలసరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు గల వసతులు పరిశీలించే నిమిత్తం, అంతర్జాతీయ ఆహార వ్యవసాయసంస్థ నిపుణులు ఇటీవల వచ్చారు.

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వల్లభనేని నీలకంఠేశ్వరరావు, గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షు, కార్యదర్శులు శ్రీయుతులు వల్లభనేని రంగయ్య, పి. శేషాద్రిరావు ఈ నిపుణులకు స్వాగతం చెప్పారు.

పశుగణాభివృద్ధికి ఈ గ్రామంలో జరుగుతున్న కృషిని నిపుణులు ప్రశంసించారు.

### బొబ్బిలి - సాలూరుమధ్య షటిల్స్ తగ్గింపు

కలకత్తా, జనవరి 4: రాయపూర్ - విజయనగరం సెక్షన్‌లోని బొబ్బిలి - సాలూరు స్టేషన్ల మధ్య ప్రయాణికుల పత్తిడి లేనందున వల్ల, ఈ 1వ తేదీనుంచి రెండు వైపులా మూడేసి షటిల్స్‌ను క్రమేణ నడిపుకున్నట్లు ఆగ్నేయ రైల్వే కార్యాలయం ప్రకటించింది.

అయితే రాయపూర్-వాల్తేరు పట్టణాల మధ్య నడిచే ప్యాసింజరు బండ్లు వేళలకు అనుగుణంగా ఈ మూడు షటిల్స్‌ను నడుపుతారు. బొబ్బిలి-సాలూరు స్టేషన్ల మధ్య ఇదివరకు రెండు వైపులా ఐదేసి షటిల్స్ నడిపేవారు.

# కొన్ని ఘనకార్యాలు చేశాననే తృప్తితో పదవి విరమిస్తున్నాను

## పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సభలో ముఖ్యమంత్రి ప్రసంగం

తణుకు, జనవరి 4: "నేను సంకల్పించిన ప్రాజెక్టులలో చాలా వాటికి శంకుస్థాపన జరిగి పనులు పూర్తి కావస్తున్న సమయంలో ముఖ్యమంత్రి పదవి బాధ్యత నుంచి వైదొలగనున్నందుకు చాలా సంతృప్తిగా ఉన్నది." అని పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

విజయవాడనుంచి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, అర్థికమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు. అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడికి వచ్చారు.

తణుకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎమ్. హరిశ్చంద్రప్రసాద్, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు, శ్రీయుతులు సి. వి. పి. మూర్తిరాజు, శిర్ల (బహ్మయ్య, అడ్డాల సత్యనారాయణ, గాదరాజు జగన్నాథరాజు, పి. వి. జి. రాజు, కె విజయనరసింహరాజు, మోతే వేణుకుమారిగారలు స్వాగతం చెప్పారు.

పంచాయతి కార్యాలయం వద్ద ముఖ్యమంత్రికి స్వాగత పత్రాన్ని పంచాయతీ అధ్యక్షుడు శ్రీ హరిశ్చంద్రప్రసాద్ సమర్పించారు.

శ్రీ సమాజం కార్యాలయంలో శ్రీమతి డి. సత్యవతమ్మ స్వాగతం చెప్పారు.

జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె విజయ నరసింహరాజు అధ్యక్షతన జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. దాదాపు రెండు వేల మంది కార్యకర్తలు వచ్చారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును శాసనసభా కాంగ్రెసు నాయకుడుగా ఎన్నుకోవలసినదిగా విజ్ఞప్తి తీర్మానాన్ని సమావేశంలో యేకగ్రీవంగా ఆమోదించారు. తీర్మానాన్ని శ్రీ పి. వి. కె. శేషావతారం ప్రతిపాదించారు. జిల్లాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకట నారాయణ బలపరచారు.

ముఖ్యమంత్రిగా తాను సాధించిన ఘన విజయాలను శ్రీ సంజీవరెడ్డి వివరించారు. ముఖ్యంగా అధికార వికేంద్రీకరణకార్యక్రమాన్ని దేశంలో మొదట అమలు జరిపిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కినదన్నారు.

కరీంనగర్ కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి విరాళాలు ఇవ్వవలసినదిగా కార్యకర్తలకు అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు విజ్ఞప్తి చేశారు.

తాలూకా కాంగ్రెసు తిరుపతి శ్రీ చెక్కూరి వెంకట్రామరాజు, పట్టణ మండల కాంగ్రెస్ తిరుపతి శ్రీ కోటసుబ్బారావు స్వాగత పత్రాలు సమర్పించారు. (స్వ. వి.)

## దువ్వలో 80 బస్తాల ధాన్యం దగ్ధం

తణుకు, జనవరి 4: ఈ తాలూకాలోని దువ్వ గ్రామంలో శ్రీ ఎం. పట్టయ్యకు చెందిన రెండు బరికుప్పలను ఇటీవల ఎవరో తగులబెట్టారని తెలియవచ్చింది. దాదాపు 80 బస్తాల ధాన్యం దగ్ధమైంది.

గత నెలలో ఉండ్రాజవరం గ్రామంలోకూడా ఇలాంటి సంఘటనలే జరిగాయి. రైతులు భయభ్రాంతులవుతున్నారు. (స్వ. వి.)

## శ్రీ బెజవాడ గోపాలరెడ్డి పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 4: కేంద్ర రెవిన్యూ, భారీ వ్యవసాయాల మంత్రి డాక్టరు బి. గోపాలరెడ్డి 7 వ తేదీన త్రి బయలుదేరి 8 ఉదయం మద్రాసుచేరి అక్కడనుండి త్రివేండ్రం వెడతారు. 9 వ తేదీ తిరువేండ్రంలో మకాంచేసి 10-వ తేదీన బెంగుళూరు వెడతారు. అక్కడినుండి 11-వ తేదీన హైదరాబాద్ చేరుకుంటారు. 12-వ తేదీన రాత్రి సికింద్రాబాద్ - బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌లో గుంతకల్ వెళ్ళి అక్కడనుంచి అనంతపురం మీదుగా 14-వ తేదీ ఉదయానికి బెంగుళూరు చేరుకుంటారు. 15, 16, 17 తేదీలలో బెంగుళూరులో వుండి 18 వ తేదీన విమానంలో హైదరాబాద్ వెడతారు. 19 వ తేదీన ఒయలు కరి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో వాగపూర్ వెళ్ళి అక్కడనుంచి విమానంలో 21-వ తేదీన ఢిల్లీకి తిరిగివస్తారు.

## సింహళ పార్లమెంటు ఎన్నికలు

### 900 మందిచే అభ్యర్థి పత్రాలు దాఖలు

కొలంబో జనవరి 4: మార్చి 19 న సింహళ పార్లమెంటుకు జరిగే ఎన్నికలలో పోటీ చేయడానికి 900 మంది అభ్యర్థి పత్రాలు దాఖలుచేశారు.

ఈ ఎన్నికలలో స్వతంత్రులుగాక, 23 రాజకీయపక్షాలు పోటీచేస్తున్నాయి.

దేశం మొత్తమీద 30 కేంద్రాలలో అభ్యర్థి పత్రాలు దాఖలైనాయి. ఏ పార్టీ అభ్యర్థులు ఎందరు పోటీచేస్తున్నది ఇంకా ఖచ్చితంగా తెలియలేదు. మొత్తం 157 స్థానాలలోను 151 స్థానాలకు ఎన్నికలు జరుగుతుంది. అభ్యర్థుల సంఖ్యను బట్టిచూస్తే కనీసం ఒక్కొక్క స్థానానికి ఆరుగురు పోటీ ఉంటుందన్నమాట. వెనుకటిపార్లమెంటు సభ్యులలో సగం మంది ఇప్పటికి పోటీ చేస్తున్నట్లు తొలివార్తలవల్ల తెలియింది.

బండార నాయకే మంత్రివర్గంలో సెనెట్ నుంచి నియమింపబడిన వారు మినహా తతిమ్మా అందరూ ఈ పోటీలో పాల్గొంటున్నారు.

మాజీప్రధాని సర్ జాన్ కోటేలవలా పోటీ చేయడంలేదు.

## కార్మిక భీమా పథకం

### కుటుంబాలకుకూడా వర్తింపు: కార్మిక మంత్రుల నిర్ణయం

ఢిల్లీ, జనవరి 4: కార్మికులకు ప్రభుత్వం అమలు జరుపుతున్న భీమా పథకాన్ని తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో, అయిదువందలు అంతకుమించి భీమా చేయదగిన వారు వున్న ప్రాంతాలకుకూడా వర్తింపజేయాలని రాష్ట్ర కార్మిక మంత్రుల సభవారు నేడు తీర్మానించారు. భీమా చేయదగినవారు పదిహేనువందలు అంతకుమించి వున్న ప్రాంతాలలోనే ప్రస్తుతం ఈ పథకం అమలుజరుగుతున్నది.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా అధ్యక్షతను జరిగిన రెండు రోజులసభ నేటితో సమాప్తమైంది: ఇప్పుడు అమలు జరుగుతున్న భీమా పథకంకాకుండా, భీమా చేయడమే వ్యక్తులకు మాత్రమే వైద్య సదుపాయం కలిగిస్తున్నారు. ఇకనుంచి వారి కుటుంబాల వారికికూడా ఆసుపత్రి సౌకర్యాలు కలిగించాలని ఇప్పటు నిర్ణయించారు. ఇంగుకు అవసరమైన సత్వరకాలతోపాటు రాష్ట్రప్రభుత్వాలు తగుతీరిని ఆసుపత్రుల నిర్మాణానికి కూడా ప్రయత్నించాలని ఈ సభివారు అభిప్రాయపడ్డారు.

పరిశ్రమలలో ప్రమాదాల నివారణ రక్షణ ఏర్పాటు, ప్రభుత్వ పరిశ్రమలకు కూడా కార్మిక శాసనాలు వర్తింపు, కనీసపు వేతనాల నిర్ణయం వగైరా సమస్యలనుకూడా ఈ సభివారు చర్చించారు.

కార్మిక భీమా పథకంకింద ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో బొంబాయి, మద్రాసు, బెంగుళూరు, కాన్పూరు, పశ్చిమబెంగాల్‌లలో అయిదు చొప్పున ఆసుపత్రులను నిర్మిస్తారు. ఆసుపత్రులు, డిస్పెన్సరీలు వేగంగా నిర్మించడానికి గాను పి వి బ్లాకులతోపాటు ఇతరశాఖలకు కూడా కిట్టడాల నిర్మాణ బాధ్యతను అప్పగింతపెట్టవచ్చునన్నారు. పెద్ద రాష్ట్రాలకు మధ్యగా టి. బి. శానిటోరియంలు కూడా ఏర్పాటు చేయాలన్నారు.

గత 20 సంవత్సరాలలోను పరిశ్రమలలో ప్రమాదాలు రెట్టింపు పెరిగాయి. కనక ప్రమాదాలు అరికట్టడానికి, రక్షణ ఏర్పాట్లకు గాను ఈ సభివారు కొన్ని సూచనలు చేశారు. ఈ ఏర్పాట్లను అనుభవం ద్వారా సూచించే కార్మికులకు బహుమతుల పద్ధతిని ప్రవేశపెట్టాలన్నారు.

ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు పెరుగుతున్నందున, వానిలో యజమానులకూ కార్మికులకు సంబంధాలు క్రమక్రమంగా ప్రధానం కావలవు కనక, ప్రయివేటు రంగాన్ని మించిన మనహాయింపులు, హక్కులను పబ్లిక్ రంగంలో కోరరాదనే నిర్ణయానికి వచ్చారు.

కనీస వేతనాల చట్టంలో నిర్ణీతమైన పరిశ్రమలకు, పనులకు కనీస వేతనాలు నిర్ణయించే గడువు 1959 డిశంబరు 31 తో పూర్తి అయింది: ఈ గడువును కేంద్రం ఇక పొంచేదిలేదని మంత్రి శ్రీ నందా స్పష్టం చేశారు. అయితే ఈ స్వతంత్రిని పొడిగించవలసినదని రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిస్థితులనుబట్టి తగిన సవరణ చర్యలు చేసుకోవచ్చునని సవరణను రాష్ట్రాల కార్మిక మంత్రులు ఆమోదించారు.

## మొగల్తూరు కాలువ మరమ్మతులు

### పేరుపాలెం మండల కాంగ్రెసు విజ్ఞప్తి

నరసాపురం, జనవరి 4: 4 వేల ఎకరాలను సాగుచేసేనిమిత్తం 10 సంవత్సరాల క్రితం రు 4 లక్షల ఖర్చుతో త్రవ్వించిన మొగల్తూరు కాలువ (జంగిల్ ఆక్సిలరీ ఛానల్)వల్ల 810 ఎకరాల భూమికూడా సాగుకావటం లేదని, వినుంచి ఎప్పటికి ముగుసు కాలువలను వెంటనే మరమ్మతుచేయించాలని, ఇటీవల మమ్మర పురుగు పాలెంలో జరిగిన పేరుపాలెం మండల కాంగ్రెసు సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ముత్యాలపల్లి - పేరుపాలెం ముగుసు కాలువల్లో కంతలేవలు కట్టించి, మొగల్తూరునుంచి పేరుపాలెంవరకు కంకర రోడ్డు వేయించాలని, పేతారామపురం నుంచి కొంబరీపేటి మెట్టరి వరకు రోడ్డు వేయవలసిన కంకరరోడ్డు పనిని రహదారులశాఖకు అప్పగించాలనీకూడా సమావేశం అర్థించింది.

సమావేశానికి శ్రీ అందె రాఘవరావు అధ్యక్షతవహించారు. (స్వ. వి.)

కోయంబత్తూరు, జనవరి 4: విదేశీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ ఇవాళ ఇక్కడి అవినాశిలింగం హోమ్ సైన్సు కళాశాలలో ముఖ్యసేవల శిక్షణ కేంద్రమునకు ప్రారంభోత్సవం జరిపారు. సమాజ సంక్షేమ మంత్రిత్వశాఖ యాజమాన్యమున నడిచే ఈ కేంద్రంలో ఆంధ్ర, మద్రాసు, కేరళనుండి వచ్చి శిక్షణ పొందుతున్నారు.

కోట పున్నయ్య, ఆనందం, లక్ష్మీ సేన సరస్వతి, కె. సుందర్శనరావు, హీరాలాల్ మోరియా.

రాజేంద్రనగర్ లో జరుగనున్న పంచాయతీ పరిపాలనా శిక్షణ తరగతులకు. జిల్లా పరిషత్తు తిరుపతి శ్రీయుతులు కోట పున్నయ్య, కొజా నాగభూషణం, పోనుయాజుల ధర్మరాజు గారలను పంపాలని తీర్మానించారు. ఈ సంవత్సరం జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబడిన అభివృద్ధి కేంద్రాలలో నూరిమిల్లు బాబుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమ్మగారు శ్రీ భీమసేన్ సచార్ పర్యటన సందర్భంలో ఏర్పాట్లకోసం రు 1000 కేటాయించారు. (స్వ. వి.)

## దావా ఓటమివల్ల ఏలూరు పురపాలక సంఘానికి 20000 నష్టం

### అప్పీలుచేసే సంకల్పం విరమణ: పురపాలక అధికారినుండి రాబట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఏలూరు, డిసెంబరు 31: ఏలూరు పురపాలక సంఘం విద్యుచ్ఛక్తి సూపరింటెండెంటుగా పనిచేసిన శ్రీ టి. వి. ఎల్. నుల్లి కాగ్జువరావు పురపాలక సంఘంపై దావా వేయడమూ, ఆ దావాలో శ్రీ నుల్లి కాగ్జువరావుకు అనుకూలంగా హైకోర్టులో తీర్పురావడమూ తెలిసిన సంగతులే. ఆ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చెయ్యాలనీ, అప్పీలు చేయడానికి అనుమతి ఇవ్వవలసినదిగా హైకోర్టును కోరింపలెనని పురపాలక సంఘం తీర్మానాలు చేసింది. ఆ తీర్మానాలను ఎంగుకనీ రద్దుచేయరాదో కారణం చెప్పవలసినదిగా గౌరవ్య ప్రభుత్వం ఉత్తరాలు జారీచేసింది. ఆ ఉత్తరాలను చర్చించేందుకు పురపాలక సంఘ అదనపు సమావేశం నిన్న జరిగింది. శ్రీ దామరాజు వెంకట్రావు అధ్యక్షత వహించారు.

సమావేశంలో ఈ సంగతిని సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం కోరినట్లు పైన వివరించిన రెండు తీర్మానాలనూ తామే రద్దుచేసుకోవాలని పురపాలకులు తీర్మానించారు. ఈ తీర్పు కారణంగా పురపాలక సంఘానికి కలిగిన సుమారు రు 20 వేల నష్టానికి పురపాలక సంఘం బాధ్యత కారణం కాదనీ, హైకోర్టు తీర్పులోనే ఉన్నట్టు ఈ నష్టానికి కారణమైన అధికారియ చర్య జరిపిన పురపాలక సంఘం అధికారిదేనులని ఈ మొత్తమును రాబట్టవలసినదిగా అవసరమైన చర్య ప్రభుత్వం తీసుకోవాలని తీర్మానంలో పురపాలక సంఘం కోరింది. (స్వ. వి.)

### ఖమ్మంజిల్లా పరిషత్తు స్థాయీసంఘాల ఎన్నిక

ఖమ్మం మెటు, జనవరి 4: జిల్లాపరిషత్తు ప్రథమ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ జె. వెంకటరావు అధ్యక్షతన జరిగింది.

వివిధ స్థాయీ సంఘాలకు దిగువ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు: ప్రణాళికాభివృద్ధికార్యక్రమం శ్రీయుతులు కందిమళ్ళ వెంకటరామారావు, అచ్చిరెడ్డి ఖాన్, దొడ్డా నరసయ్య, ఎం కిష్టప్ప, కిలారి కిట్టారెడ్డి, గల్లా కేశవరావు, విరమాదనేని ప్రసాదరావు; ఆహారం, వ్యవసాయం, సహకారం, నీటివనరులు-శ్రీయుతులు సుగ్గల సత్యనారాయణ, పానుగంటి పిచ్చయ్య, ఎన్. శంకరరావు, చింతనిప్పు వేదాద్రి, టి. బి. విఠల్ రావు, రాయల వీరయ్య, జెల్లంపల్లి రామచంద్రయ్య; పరిశ్రమలు-శ్రీయుతులు యర్రం సత్యనారాయణ, బి. వెంకటనారాయణ, కె యల్. నరసింహారావు, బొమ్మకంటి సత్యనారాయణరావు, పరచ లక్ష్మీనరసింహారావు, శ్రీమతులు తాళ్ళబాయి మోరియా. కోట సావిత్రమ్మ; విద్య, వైద్యం, ప్రజారోగ్యం, సంక్షేమం శ్రీయుతులు ఎర్నెస్ట్ గిడియన్, అబ్బూరి రామారావు, కె. కొండలరావు, టి. లక్ష్మీకాంతమ్మ, కాశేపల్లి అన్నపూర్ణమ్మ, కె. శాంతయ్య, రా పుల్లపాటి సత్యనారాయణరావు. ఎస్. పెద్దన్న; ఆర్థిక వ్యవహారాలు, పన్నులు- శ్రీయుతులు శీలం సిద్ధారెడ్డి, టి. వెంకటప్పయ్య.

## కార్మికులకు ఇళ్ళస్థలాలు

### 900 మందికి పట్టాలు

కలకత్తా, జనవరి 4: కార్మికులకు ఇళ్ళస్థలాలు కేటాయించడానికి ఈ నెలలో 900 మందికి పట్టాలు పంపిణీ చేయనున్నట్లు పశ్చిమబెంగాల్ కార్మికశాఖ మంత్రి శ్రీ కె. సుందర్శనరావు. హీరాలాల్ మోరియా.

## అనంతపురం కాలువ పనులు

### 4 వేల ఎకరాలకు నీరు

అనంతపురం, జనవరి 4: 4 వేల ఎకరాలకు సాగుచేసేనిమిత్తం 10 సంవత్సరాల క్రితం రు 4 లక్షల ఖర్చుతో త్రవ్వించిన మొగల్తూరు కాలువ (జంగిల్ ఆక్సిలరీ ఛానల్)వల్ల 810 ఎకరాల భూమికూడా సాగుకావటం లేదని, వినుంచి ఎప్పటికి ముగుసు కాలువలను వెంటనే మరమ్మతుచేయించాలని, ఇటీవల మమ్మరపురుగు పాలెంలో జరిగిన పేరుపాలెం మండల కాంగ్రెసు సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ముత్యాలపల్లి - పేరుపాలెం ముగుసు కాలువల్లో కంతలేవలు కట్టించి, మొగల్తూరునుంచి పేరుపాలెంవరకు కంకర రోడ్డు వేయించాలని, పేతారామపురం నుంచి కొంబరీపేటి మెట్టరి వరకు రోడ్డు వేయవలసిన కంకరరోడ్డు పనిని రహదారులశాఖకు అప్పగించాలనీకూడా సమావేశం అర్థించింది.

సమావేశానికి శ్రీ అందె రాఘవరావు అధ్యక్షతవహించారు. (స్వ. వి.)


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు
ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

పని పేరు: 0-0 వెయిన్‌నుండి సీలేరు నది జంక్షన్ వరకు టెయిల్ రేస్ కెనాల్ త్రవ్వకం పనులు

సూపరింటెండింగ్ ఇంజనీరు, సివిల్ అండ్ ఇన్‌వెస్టిగేషన్స్, కైరతాబాద్ (పోస్టు) హైదరాబాద్ (ఎ. పి)-4. వారిచే పై పనికి సీలువేసిన టెండర్లు 15-2-60 తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు దాఖలు చేసికొనబడును.

అగ్రిమెంటు: కే-2.

ధరావత్తు సొమ్ము రు.98025 వలాబాగూపములోనే అంగీకరింపబడును.

టెండరు డాకుమెంట్ల ఖరీదు రు. 51 (అమ్మకం పన్నుతో సహా) ఈ సొమ్మును ఆంధ్రప్రదేశ్ ఖజానాలలోగాని, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని "XLVI-మిషలేనియస్-సేల్ ఆఫ్ స్పెసిఫికేషన్సు-ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు" అను శీర్షిక క్రింద చెల్లించవలెను.

పనిపూర్తికావలసినకాలం: 1961, జూన్,

టెండరు డాకుమెంటు 11-1-60 తేదీనుండి లభింపగలవు. టెండరు వివరములు, నిర్ణయించిన షెడ్యూల్లు, ప్లానులు కావలసినవారు సూపరింటెండింగు ఇంజనీరు, (సివిల్ అండ్ ఇన్‌వెస్టిగేషన్సు) కైరతాబాద్, హైదరాబాద్ (ఎ.పి)-4 వారికి ఖరారు ఖరీదు చెల్లించి పొందిన చలానా జతపరుచుచు దరఖాస్తు చేసి, 11-1-60 తేదీనుండి 18-2-60 తేదీ వరకు పనివివరములలో, పని గంటలలో యెప్పుడైన పొందవచ్చును. యే స్థితిలోగాని యీ సొమ్ము తిరుగు జరుగదు.

సూపరింటెండింగు ఇంజనీరు
సివిల్ అండ్ ఇన్‌వెస్

# కర్నూలు జిల్లాపరిషత్తు స్థాయిసంఘాల ఏర్పాటు

కర్నూలు, డిసెంబరు 27: శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన యీ నెల 28-వ తేదీన జరిగిన కర్నూలు జిల్లా పరిషత్తు సమావేశంలో ఈ క్రింది అయిదు స్థాయీ సంఘాలూ ఏర్పాటైనవి.

ప్రణాళిక, సమాజాభివృద్ధి, రహదార్లు:-శ్రీయుతులు డి. పాండురంగారెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి, యర్రకుడి దిన్నె జి. తిమ్మారెడ్డి, జి. రామిరెడ్డి, హెచ్. హనుమంతరెడ్డి, ఎ. నాగభూషణం గారలు.

ఆహారం, వ్యవసాయం, సహకారం పశుపోషణ, అడవులు. నీటి పారుదల పథకాలు:-శ్రీయుతులు హెచ్. రామలింగారెడ్డి, వై. వి. రాఘవరెడ్డి జి. మహానందిరెడ్డి, కె. పంచిరెడ్డి, కె. పి. తిమ్మారెడ్డి. యం. భాస్కరరెడ్డి, బి. రామకృష్ణారెడ్డి గారలు.

పరిశ్రమలు:-శ్రీయుతులు బి. పి. రామారెడ్డి, బి. వి. సుబ్బారెడ్డి, యస్. వెంకటయ్య, టి. జి. తిమ్మయ్య శెట్టి, కె. వెంకటశెట్టి, యస్. రఘురామిరెడ్డి ఎ. గంగిరెడ్డి గారలు.

విద్య, వైద్యం, ప్రజారోగ్యం, సంఘ సంక్షేమం:-శ్రీయుతులు మహబూబ్ అలీఖాన్, డి.వి. సుబ్బాశాస్త్రి, కె. మద్దిలేటి రెడ్డి, డాక్టరు పి. పుల్లారెడ్డి వి. తిమ్మారెడ్డి, ఎస్. కె. లింగం, శ్రీమతి టి. కె. రజమ్మ, యం. హుసేనప్ప గారలు.

ఆర్థిక వ్యవహారాలూ, పన్నుల విధింపు:-శ్రీయుతులు జి వెంకటరెడ్డి. యస్. వెంకటసుబ్బయ్య, సి.పి. తిమ్మారెడ్డి. పి. వెంకటసుబ్బయ్య, పి. వెంకయ్య, ఇ. తిమ్మయ్యపురెడ్డి, జె. మహానందరెడ్డి గారలు.

ప్రత్యేకంగా పైవారు ప్రాజెక్టు స్థాయి సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య ప్రతిపాదించగా శ్రీ పెంచేకంటి వెంకటసుబ్బయ్య బలపరిచారు. ప్రతిపాదనను ఏకగ్రీవముగా ఆమోదించారు. ప్రభుత్వ ఆమోదానికి ప్రతిపాదనను పంపించారు.

సాయంకాలం మూడింటికి పరిషత్తు సభ్యులు సమావేశమై త్వరలో వచ్చే పంచాయతీలకానికి అభ్యర్థులు, లేదంచెర్ల, బనగానిపల్లి తాలూకాలకు పంచాయతీ సమితులు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

కర్నూలు జిల్లాకు పారుపు ఉద్యమం ద్వారా రు 90 లక్షలు ప్రభుత్వం కేటాయించిన మొత్తం అగ్రిస్టాపులచాయతీ సమితులకు ప్రత్యేకంగా కలెక్టరు రు 20 లక్షల వాటానుకూడా తిరిగివ్వాలని కూడా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు. పరిషత్తు సభ్యులు 58 గురు ఉద్యోగస్థులు 85 మంది ఉన్నారు. గనుక ప్రత్యేకంగా సమావేశ మందిరం నిర్మించాలనీ, ఇదివరలో జిల్లా బోర్డు శంకుస్థాపన చేసిన స్థలంలో ఆ భవనాన్ని నిర్మించాలనీ శ్రీ యస్. రఘురామిరెడ్డి ప్రతిపాదించగా, శ్రీ పి. పుల్లారెడ్డి బలపరచారు.

సభా ప్రారంభంలో శ్రీ హెచ్. రామలింగారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

## వైనతేయ కొత్తపల్లి పాఠశాల భవనం

### సమితి అధ్యక్షునిచే ప్రారంభోత్సవం

మునగండి, డిసెం 28: కొత్తపేట తాలూకా వైనతేయ కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నూతనభవనానికి పులేటికుర్రు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ దారపురెడ్డి వెంకటరామారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. సభకు కాపవసభ్యుడు శ్రీ మంతెన వెంకటసూర్య సుబ్బరాజు అధ్యక్షత వహించారు. గ్రామసుల తరపున పంచాయతీ అధ్యక్షుడు శ్రీ తిలవర్తి కృష్ణమూర్తి సన్మానపత్రం సమర్పించారు. భవన నిర్మాణానికి అయిన ఖర్చు రు 7,400. ఇందులో వాలంటరుగా గ్రామస్థులు, మిగతాదంతా సగము జిల్లాబోర్డు, సగము అభివృద్ధిశాఖ భరించారు. నిర్మాణంలో గ్రామస్థుల తరపున ఎక్కువగా సహకరించినవారు, శ్రీ తోరం సత్యం.

శ్రీయుతులు సుసర్ల సూర్యనారాయణ, గోవిందవర్మల వెంకట్రామశర్మ అభివృద్ధి ప్రణాళికల ద్వారా, గ్రామములకూడా కలుగుతున్న సౌకర్యాలా గూర్చి వివరించారు. తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఆకెళ్ళ వెంకటకృష్ణ సోమయాజులు ప్రసంగిస్తూ "ప్రస్తుతం మధ్య పరగతి ప్రజానీకంలో కొనగోలు శక్తి సన్నగిలిందని తిరిగి వారిలో కొనగోలుశక్తి పెంపొందించేందుకై ప్రతిగ్రామంలోను కుటీర పరిశ్రమలు నెలకొల్పడంలో పంచాయతీ సమితులు ఎక్కువ శ్రద్ధ పూనవలసి అవసరముందని, వారి జీవన ప్రమాణాలు పెరిగినవాడే, గ్రామాభ్యుదయం తద్వారా దేశాభ్యుదయం కలుగుతుందని వివరించారు. శ్రీయుతులు సుబ్బరాజు, రామానాయుడు ప్రసంగించిన అనంతరం శ్రీ ఎకొంబరం వందన సమర్పణతో సభ సమాప్తమయింది.

Printed and Published for Nagaswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 47 Thambu Chetty Street Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 3703.

## ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు

### శ్రీ బనమాలి పట్నాయిక్ ఎన్నిక

కటక్, జనవరి 2: ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో శ్రీ బనమాలి పట్నాయిక్ వాలంటరుగా అధిక్యతతో గెలుపొందినట్లు వెల్లడించారు.

శ్రీ బనమాలి పట్నాయిక్ కు 61 ఓట్లు, ఆయనతో పోటీ చేసిన బిజయానంద పట్నాయిక్ కు 57 ఓట్లు లభించాయి. సమావేశానికి శ్రీ బిమల్ పాల్ అధ్యక్షత వహించారు.

పోటీ చాలా పట్టుదలగా జరిగింది. అభ్యర్థులిద్దరు తీవ్రమైన విరివిగా ప్రచారం సాగించారు. మొత్తం 118 మంది సభ్యులుండగా వారిలో పాల్గొన్నారు. ఆరుగురు సభ్యులు మాత్రమే హాజరు కాలేదు. ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్, అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ రాధానాథ్ రాథ్ సమావేశానికి హాజరయ్యారుగాని ఓట్లు వెయ్యలేదు.

రాష్ట్రంలో మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుకై కృషి చేసిన ప్రముఖులలో శ్రీ బిజయానంద పట్నాయిక్ ఒకరు. కాంగ్రెసు సంస్థలో ఉన్న స్తబ్దతను తొలగించటానికి గణతంత్ర పరిషత్తును దానిలో విలీనం చెయించటమే ఆయన ఆశయమని ప్రచారం జరిగింది.

శ్రీ బనమాలి పట్నాయిక్ అనుచరులలో పలువురు మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటును వ్యతిరేకించినవారు ఉన్నారు. ఈమారు జరుగనున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు సంస్థకు విజయం చేకూరడానికి దానిని పటిష్టం చేయటం అవసరమనీ, ఈ వ్యాఖ్యతి ప్రదేశ్ కాంగ్రెసుపై ఉన్నదనీ శ్రీ బనమాలి పట్నాయిక్ తెల్పారు. సంస్థలోని అన్ని వర్గాలవారు సరిపూర్ణంగా సహకరిస్తేనే ఈ వ్యాఖ్యతను నిర్వహించే అవకాశం ఉంటుందని కూడా ఆయన చెప్పారు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘం, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు, అఖిల భారత కాంగ్రెసు సంఘం ఆమోదించిన తరువాతనే రాష్ట్రంలో మిశ్రమ మంత్రివర్గం ఏర్పడుతుందనీ, ఇప్పుడా నిర్ణయాన్ని తిరుగతోడే అవకాశం ఏమీలేదనీ వివరించారు. (స్వ. వి.)

## నెల్లూరు జిల్లా స్వతంత్రపార్టీ

### కార్యకర్తల సమావేశం

నెల్లూరు, జనవరి 1: నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశం శ్రీ వాకాటి పంజీవిచెట్టి అధ్యక్షతన కిందటి నెల 27 వ తేదీన జరిగినది. కార్యకర్తలకు కాపవ సభ్యుడు శ్రీదేవి కొండయ్య చౌదరి ప్రాగతం చెప్పారు. ప్రభుత్వ విధానాలను విమర్శించుతూ ప్రసంగాలు జరిగినవి భారత భూభాగంపై చైనా దురాక్రమణను ఒక తీర్మానంలో ఖండించారు. పోమశిల ప్రాజెక్టు నిర్మించ వలసినదిగానూ, నాగార్జున సాగరం ఎగువ కాలవ కావలి కణుపూరు కాలువలను మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో పైవాటివ్వందలా సేవదిగానూ ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. గ్రామాలలోని రైతులకు ఇతోధికంగా సహాయపడవలసినదిగా ఒక తీర్మానంలో ప్రభుత్వానికి కోరారు. జిల్లాసభను ఫిబ్రవరిలోనూ తాలూకా పార్టీ సభ జనవరిలోనూ జరపాలని నిర్ణయించారు. (స్వ. వి.)

## ఈ దశాబ్దంలో ఆఫ్రికా అధిక ప్రాధాన్యానికి వస్తుంది

### శ్రీ నెహ్రూ భావం: చైనా జనాభా అభివృద్ధి చిక్కులు తెచ్చిపెట్టవచ్చుని హెచ్చరిక

లండన్, జనవరి 3. 1960 తో ఆరంభమైన దశాబ్దంలో ఆఫ్రికాలోని దేశాలు అనేకం స్వాతంత్ర్యం పొందుతాయనీ, అరేబియా ప్రపంచ వ్యవహారాలలో అధిక ప్రాధాన్యం వహిస్తాయనీ భారత ప్రధాని శ్రీ నెహ్రూ అభిప్రాయం.

స్థానిక పత్రికొకటి ఈ దశాబ్దం ఎలా కడ ఎలావుంటుందో తెలుపవలసిందని శ్రీ నెహ్రూ ప్రభృతులు కొందరినికోరింది. వారు వెల్లడించిన అభిప్రాయాలు వేరు ప్రకటించబడ్డాయి.

శ్రీ నెహ్రూ ఈ దశాబ్దంలో పెద్ద యుద్ధం వస్తుందని తాము అనుకోవటం లేదన్నారు.

చైనా బాగా అభివృద్ధి చెంది గొప్ప రాజ్యం అవుతుందనీ, ఆదేశపు జనాభా దక్షత పెరిగి కొత్త చిక్కు సమస్యలు తెచ్చి పెడుతుందనీ కూడా ఆయన అన్నారు.

ఆఫ్రికాలోని వివిధ దేశాలు రాజకీయ ప్రముఖులు కూడా, వచ్చే పది సంవత్సరాలలో ఆఫ్రికా వ్యవహారాలు అత్యంత ప్రాధాన్యం వహిస్తాయని అభిప్రాయ పడ్డారు.

## కర్నూలు స్వదేశీ ఖద్దరు విక్రయశాల

కర్నూలు, జనవరి 3: స్థానిక స్వదేశీ ఖద్దరు విక్రయశాల సాధారణ సభ్యుల సమావేశం శ్రీ పి. లక్ష్మీరెడ్డి అధ్యక్షతన జరిగినది. డాక్టరు పట్టాభిసీతారామయ్య మృతికి సంతాప తీర్మానం చేశారు. పేదవిద్యార్థుల సహాయానికి రు 140 లు మంజూరు చేశారు. శ్రీయుతులు బి. నారాయణమూర్తి, ఎస్. పద్మనాభయ్య మొదలైనవారు ప్రసంగించారు.

ఈ కింది కార్యవర్గం ఎన్నికైనారు. అధ్యక్షులు:-శ్రీ పి. లక్ష్మీరెడ్డి, ప్రధాన కార్యదర్శి: శ్రీ బి. నారాయణమూర్తి సభ్యులు శ్రీయుతులు అబ్దుల్ గనిఖాన్, జి. రంగస్వామి, రామదాసు (శాస్త్రి), యస్. గణపతిఅయ్యర్, యస్. వి. రఘురామయ్య, డబ్ల్యు. విశ్వేశ్వరయ్య, కె. అప్పయ్యశెట్టి లు. పి. వి. జి. శ్రీ పద్మనాభయ్య వందన సమర్పణ చేశారు.

లివర్ పూల్ లో కామన్వెల్తు ఎగ్జిబిషన్

లివర్‌పూల్ నగరంలో ఏర్పాటైన కామన్వెల్తుదేశాల వస్తుప్రదర్శనకు మార్గరెట్ రాకుమారి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. కామన్వెల్తుదేశాల సహకార సంప్రదింపుల ప్రాముఖ్యాన్ని తెలిపే చిత్రాలను గురించి లివర్‌పూల్ కామన్వెల్తు యూనియన్ సభ్యులు ముగ్గురు చర్చిస్తుండటం చిత్రంలో చూడవచ్చు.

## భారత్‌లో "బైసికిల్ యుగం:" నెహ్రూ వ్యాఖ్య

బొంబాయి, జనవరి 3: అణుయుగంలోకాని, జెట్ యుగంలోకాని, భారత్ పెద్ద పెద్ద అంగలు వేసుకొంటూ చాలా పురోగమించిందని ఎవ్వరూ బడాయి చెప్పుకోలేరు కాని "బైసికిల్ యుగం"లో భారత్ అడుగు పెట్టిందని మాత్రం గట్టిగా చెప్పగలనని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పేర్కొన్నారు.

"పల్లెలలోకి సయితం బైసికిళ్ళు వ్యాపించినవి, అందుచేత ఇది బైసికిల్ యుగం" అని ఆయన అన్నారు. బొంబాయి విశ్వవిద్యాలయం కెమికల్ టెక్నాలజీ శాఖ రజతోత్సవ సభను ఆయన ప్రారంభిస్తూ పల్లెజనం జీవన ప్రమాణం పెరగడానికై విజ్ఞానశాస్త్ర రంగంలోని కొత్త విజయాల ఫలితంగా వచ్చిన సౌకర్యాలు గ్రామాలకు వ్యాపించవలయాలని ప్రధాని ఉద్బోధించారు.

## ఆంధ్రలో సిగరెట్ ఫ్యాక్టరీ స్థాపించాలి

### ఐ. ఎల్. టి. డి. కి శాసనసభ్యుని సూచన

రాజమండ్రి, జనవరి 1: ఆంధ్ర దేశంలో పొగాకు ఎక్కువగా పండుతోందికదా! మరి ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఆంధ్రదేశంలో సిగరెట్టు ఫ్యాక్టరీ రేకడానిని ఎందుకని యేర్పాటు చేయరాదని ఆకంపెనీ ఉద్యోగుల సంఘం 13 వ వార్షిక సభలో కాపవ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. సభకు శ్రీ బుర్రి రాజు (శ్రీశైలమల్లి కొర్లుపురావు) అధ్యక్షత వహించారు. శ్రీ కృష్ణయ్య పతాకోత్సవం జరిపారు.

సభను భారతీయ మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ దత్తోపంత్ ఠేంగ్డీ (నాగపూరు) ప్రారంభించారు. సంఘం వ్యవస్థాపకుడు స్వర్గీయ పి. ఆర్. కె. శిర్కుకు జోహారులర్పించారు. ఈ సంఘం కార్మికులపాలన ప్రశంసించి గతి అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కంపెనీలో ఖరారు జీతాలను పునఃపరిశీలించుకోవాలన్నారు. ఇప్పుడు అమలులో ఉన్న ఖరారు జీతాలు గడువు మార్చి 4 వ తేదీతో పూర్తి అవుతుంది. ప్రావిడెంట్ ఫండుకు యజమానులు ఇచ్చే విరాళం రు 6,25 ల నుంచి రు 8,33 కు పెంచాలి. ఖర్చులకు అనుగుణంగా జీవితభిక్షం ఇచ్చే యేర్పాటు అడిగాలి. పెన్షన్ పద్ధతిని సవరించి సవరించి అడిగాలి. ఇంజిన్ అడ్డు పేజస్ ఉద్యోగులకు పనిలేని గోదాంలలో భిక్షం లభించేట్టు ఖరారు జీతాలు కావాలన్నారు.

సంఘాలను సంఘ కార్యదర్శి శ్రీ పి. తిరుమలరావు చదివారు. ఉద్యోగాల భద్రతివంటి సౌకర్యాలు అడిగితే ఆర్థిక స్థితి బాగా లేదని కంపెనీ పాలకవర్గం చెబుతున్నారు. అది ఎంతవరకూ నిజమైనదో కంపెనీ చదివి ప్రకారం దర్యాప్తుచేసే ఏర్పాటు జరిపించవలసినదిగా పార్లమెంటు సభ్యులకు శ్రీ తిరుమలరావు విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల కోరికలను కంపెనీ యజమానులు 1960 లో పూర్తిగా నెరవేర్చుతారని అనుకొంటున్నానని పార్లమెంటుసభ్యుడు కర్నూలి రాజు చెప్పారు.

సీజన్ ఉద్యోగుల స్థితి చాలా బాధాకరంగా ఉన్నదని కాపవ పరిషత్తు సభ్యుడు శ్రీ అవసరాల రామారావు అన్నారు.

వివిధ రాజకీయ పక్షాలవారూ మధ్యతరగతి ప్రజలను వాడుకొంటున్నారు. అంతేగాని అతిగతి ప్రజలకు చేలు యేమీ చెయడం లేదని రాజ్యసభ్యుడు శ్రీ జె. వి. కె. వల్లభరావు అన్నారు.

లాభాలపంగతి కంపెనీ ఉద్యోగులకు కూడా తెలియకుండా పోవడం యీ కంపెనీ ప్రత్యేకత అన్నారు శ్రీ గోపాలకృష్ణయ్య.

శ్రీ ఎస్. రాజమన్నార్ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

## దేశీయ పద్ధతులలో అభివృద్ధికృషి

### కాంగ్రెస్ వాదులకు నెహ్రూ హితవు

బొంబాయి, జనవరి 3: ఉద్దేశిస్తున్న లక్ష్యాలు, అనుసరించ దలచిన విధానాలలో కాంగ్రెసుపార్టీకి, అధికారంలో వున్న ఆపార్టీ ప్రభుత్వాలకు ఏకీభావం కలదని ప్రధాని నెహ్రూ నేడిచ్చట చెప్పారు. అయితే లక్ష్యాలను సిద్ధింపజేసుకొనడానికి అనుసరించే విధానాలను అమలు జరిపే పద్ధతులను గురించి విభిన్నాభిప్రాయాలు వుండవచ్చునని, ఈ సమయాన్ని కాంగ్రెసు వాగులు పూర్తిగా అర్థం చేసుకొనడం అవసరమని చెప్పారు.

నేటి ఉదయం ఇక్కడ జరిగిన కాంగ్రెసు కార్యకర్తలసభలో తచ్చిన ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ "కాంగ్రెస్ అధికారానికి రాకపూర్వమే సోషలిస్టు సమాజ నిర్మాణ లక్ష్యాలను ప్రకటించిందని, ఇప్పుడు రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు, రాజ్యాంగం, పార్లమెంటుకూడా వానిని ఆమోదించాయి గనక దానిని గురించిన అభిప్రాయ భేదాలకు అవకాశం లేదన్నారు.

కొన్ని పదాలను పరైన అర్థం తెలుసుకోకుండా ప్రజలలో ప్రచారంచేయడం జరుగుతున్నదని, అందులో సోషలిజం అనేపదం ఒకటేనా వుందన్నారు. సోషలిజాన్ని ప్రపంచంలో అనేక దేశాలు తమలక్ష్యంగా పెట్టుకున్నాయి కాని, వాని పరిస్థితులను బట్టి ఆ లక్ష్యాన్ని చేరుకొనే మార్గాలను, వ్యవధిని నిర్ణయించుకుంటున్నవన్నారు. ఇందులో పారిశ్రామిక విప్లవం అనేది అన్ని దేశాలకు ప్రధానంగా వుందని చెబుతూ "అది భారతదేశంలో త్వరితంగా పూర్తికావలసి వుందన్నారు. పారిశ్రామికాభివృద్ధి నివిడ ఆర్థికాభివృద్ధి తిలేదని. సోషలిజానికి ప్రజాస్వామ్యానికి పునాదికూడా ఇదేనన్నారు. త్వరితగతిని పారిశ్రామికాభివృద్ధిని కొనసాగించవలసిన అవసరాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

అది ఎలాంటి పరిజ్ఞానమైనా ప్రజలకు అన్నవస్త్రాలు, గృహవసతులు అనే కనీసపు అవసరాలు తీర్చాలని, ఇందుకు పారిశ్రామికాభివృద్ధితో ప్రజలు గలవన్నారు. ఆ తరువాతనే ప్రజలందరి అభివృద్ధికి సమానమైన అవకాశాలు సంఘంలో సమకూర్చాలన్నారు. ఇందుకుకూడా పారిశ్రామికాభివృద్ధి అవసరమన్నారు. చివరకు అమెరికా, జర్మనీలంటే కేపిటలిస్టు దేశాలలో ఖనిజాలుకూడా మా వద్దయాన్ని గురించి చెబుతూ భారతదేశంలోని నిధులు ఇంకా గుర్తించలేకపోవడం తోచినట్టు మన్నారు. సమస్యలు అనేది పెద్దవి కాకపోతే పరిష్కారం కావడం కష్టమవుతుందని చెప్పారు. (స్వ. వి.)

## దేశంలో వస్త్రాల కొరత ఉండదు

### ఆందోళన అనవసరమని కార్మిక నాయకుని విజ్ఞప్తి

ఇండోర్, జనవరి 3: జవులిపరిశ్రమకు అవసరమైన పత్తిని సప్లయి చేయగలమని భారత ప్రభుత్వం హామీ యిచ్చివున్నప్పటికి, దేశంలో వస్త్రాలకు కొరత ఏర్పడగలదనే వూహాగానాలతో ప్రచారంచేస్తూ, కృత్రిమంగా వస్త్రాలకు కొరత తెచ్చిపెట్టే ప్రయత్నాలను జవులి పారిశ్రామికులు, వస్త్రాల వ్యాపారులు చేయడాన్ని జాతీయ కార్మిక సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వాసవద నేడిచ్చట విమర్శించారు.

దేశంలో సాలుకు 52½ లక్షల చేనేత్తి కావాలి అంటుకుగాను దేశంలో 40 లక్షల చేనేత ఉత్పత్తి అవుతున్నదని అనుమానానికి అవకాశం లేకుండా అంచనా వేశారు. తిరుగుగా వున్న మిత్తాన్ని విదేశాలనుంచి దిగుమతి చేయగలమని ప్రభుత్వం హామీ యిచ్చింది. అయినప్పటికి మార్కెట్ లో ఆందోళనకరమైన పరిస్థితులను తెచ్చిపెట్టటంతగదని శ్రీ వాసవద అన్నారు.

జవులి పరిశ్రమ ఆధునికీకరణను గురించి ఆయన ప్రస్తావిస్తూ, కేవలం కొత్త యంత్రాలు అమర్చడంతోనే ఆధునికీకరణ జరగదనీ, మిల్లుల నిర్వహణ పద్ధతులలో కూడా మార్పులు రావాలనీ అన్నారు. నిరుద్యోగ భయం లేకుండా యంత్రాల ఏర్పాటుకు, ఉత్పాదకశక్తిని పెంచడానికి కార్మికులు సహకరించాలని కోరారు.

## శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

### సెనేట్‌కు గవర్నరు నియమించిన సభ్యులు

తిరుపతి, జనవరి 4: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్‌కు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు (గవర్నరు) కింద సభ్యులను నియమించారు: ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంనుంచి-శ్రీయుతులు డి జగపతి రాజు, టి. రామకోటయ్య, ఎం. అచ్యుతం; ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతం - శ్రీయుతులు కె. కృష్ణారావు, కె. రాధాకృష్ణ రెడ్డి, టి. కృష్ణ; తిరుమల తిరుపతి దేవస్థానాలు - శ్రీయుతులు పి. లక్ష్మణస్వామి. పి. సూర్యనారాయణ; నిమ్నజాతుల వారు, కులాల వారు - శ్రీమతి రుక్మిణీదేవి, శ్రీయుతులు మునుసామి అప్పు, బి. కనకయ్యనాయుడు, ఉపాధ్యాయులు- కుమారి జి. సుప్రభ, కుమారి బి. పార్వతి వర్ధని; శ్రీయుతులు టి. రామిరెడ్డి, ఆర్. బి. రామకృష్ణ రాజు, రమణయ్యల్లా, ఎస్. నారాయణప్ప; తెలుగుభాష- శ్రీయుతులు జి. జె. సోమయాజి, తె పి ధర్మారావు పి. శ్రీరాములు రెడ్డి; తమిళం- శ్రీ ఆర్. పి. పి తు పిళ్ళై; కన్నడం- శ్రీ మరియప్ప భిట్; సంస్కృతం- శ్రీ ఎస్. టి. జి. వరదాచారి; ఉర్దూ- శ్రీ ఎస్. ఎ. డబ్ల్యూ. బుఖారి.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు దిగువసభ్యులను నియమించారు: శ్రీయుతులు బి. వి. రామానుజం, కె. ఆర్. కృష్ణన్, టి. ఇ. వీరరాఘవన్, వి. వరదాచారి, కె. సాంబశివరావు, కె. జి. రాజాబాయి. (స్వ. వి.)

## గుంటూరుజిలా సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీ

తెనాలి, జనవరి 1: గుంటూరు జిల్లాలోని సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీ కార్యకర్తలు, ప్రజాసోషలిస్టు కార్యకర్తలు దాదాపు 150 మంది శ్రీ నన్నపనేని వెంకటరావుగారి నాయకత్వాన కాంగ్రెసు కార్యకర్తలుగా చేరారు. 1700 మంది సాధారణ సభ్యులుగా చేరి ఫారములన్నీ స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి అందజేశారు.

## కేరళ ఎన్నికలు

### 126 స్థానాలకు 350 మందిచే అభ్యర్థి పత్రాలు దాఖలు

తిరువనంతపురం, జనవరి 3: కేరళ శాసనసభ మధ్యంతర ఎన్నికకు. వున్న 126 స్థానాలకూ 350 పైచిలుకు నామినేషన్లు దాఖలైనాయి.

నామినేషన్లు దాఖలుచేయటానికి ఇవ్వాళే ఆఖరురోజు. స్క్రూటినీ 5-వ తేదీన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరానికి గడువు 8-వ తేదీవరకూ వుంది.

కమ్యూనిస్టుపార్టీ 103 స్థానాలకూ, కాంగ్రెస్ 80 స్థానాలకూ, ప్రజాసోషలిస్టులు 33 స్థానాలకూ, ముస్లిం లీగు 12 స్థానాలకూ అభ్యర్థులను పెట్టాయి.

ఎన్నికలు ప్రశాంతంగా కలకాలం లేకుండా జరిగేటందుకు తాము కొన్ని సూచనలు చేశారనీ, వాటిని గురించి వివిధపార్టీలవారితో తాము చర్చించారనీ, వారందరూకూడా వాటిని ఆమోదించి, పూర్తిగా సహకరిస్తామని మాట ఇచ్చారనీ గవర్నరు సలహాదారు శ్రీ పి. వి. ఆర్. రావు తెలియజేశారు.

ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంతంగా జరిగేటట్లు చూచేటానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదనికూడా ఆయన అన్నారు.




## 'కోలినోస్ ప్లాన్' మీ పళ్లను అత్యారోగ్యవంతముగా నుంచునని దంతవైద్యులు ఒప్పుకొనుచున్నారు



ఇది కొత్తది! ఇది రాలా మంచిది! ఎందుచేతనగా కోలినోస్ సూపర్ వైట్ డెంటల్ క్రీమ్‌యొక్క అధిక నురుగులోగల మామూలు రెండింటి బదులు 3 మూడు శుభ్రపరచే పదార్థములు వున్నవి. వల్లను ఈ అదనపు శుభ్రపరచే పదార్థములతో తోముటవల్ల తొట్టిలో అతుక్కొనియుండు ఆహార పదార్థములు గుణవంతముగా తొలగించ బడును—మరియు పళ్లు సహజమైన అతి తెల్లగాను, మిక్కిలి మెరుపుగాను వుండును. ఇంతే టూత్ పేస్టున్ను మీకు ఇంత కంటె ఎక్కువ గుణమివ్వదు.

ఎందుచేతననగా

క్రొత్త కోలినోస్ సూపర్ వైట్ డెంటల్ క్రీమ్ పళ్లను చాలా బాగుగా కాపాడును

ఇది "కోలినోస్ ప్లాన్"

1. కోలినోస్ సూపర్ వైట్ డెంటల్ క్రీమ్ అర అంగుళం మాత్రమే తడి బ్రష్ మీద వేసి ఉపయోగించండి.
2. మీ పళ్లను రెండు నిమిషములు ఉదయమున మరియు రాత్రి తోముకోండి. అన్ని పైభాగములందును బాగుగా తోముటకు చూచిగా చూచుకోండి. తొట్టిలను గలిగించి ముఖ్యకారణమైన అతుక్కొనియుండు ఆహార పదార్థములను తొలగించుటకు రాత్రి-వేళ శుభ్రపరచుట చాలా ముఖ్యము.
4. సామాన్య పరిశీలన కోసం కనీసం సాయంకాలం, రెండు సార్లు మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.